ప్రభాత సమాచారం
https: epaper.
prabhathasamacharam.com
ఆదిలాబాద్ Digital Edition
మంచిర్యాల - కొమురం భీం ఆసిఫాబాద్ - నిర్మల్
■ శనివారం | 18 జనవరి 2025 | ■ 11 పేజీలు



# అక్కగా చెబుతున్న హెల్మెట్ పెట్టుకోండ్రి

'అక్కగా చెబుతున్న.. బండి నడిపేటోళ్లు కచ్చితంగా హెల్మెట్ పెట్టుకోండ్రి. ప్రాణాలకంటే ఏదీ ముఖ్యం కాదు..' అన్నట్లుగా మంత్రి సీతక్క అవగాహన కల్పించారు. కలెక్టరేట్లో శుక్రవారం నిర్వహించిన సమీక్ష సమావేశంలో రోడ్డుభద్రత మాసోత్సవాలకు సంబంధించిన పోస్టర్లు ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఎస్పీ జానకీషర్మిల అందించిన హెల్మెట్ ధరించి రోడ్డుభద్రత నిబంధనలను పాటించాలని సూచించారు.




## ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలు

# అర్హులకు అందాలి

4

ప్రభుత్వ పథకాలు అర్హులందరికీ అందేలా చర్యలు తీసుకోవాలని ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా అధికారులను ఇన్‌చార్జీ మంత్రి సీతక్క ఆదేశించారు. ఈనెల 26 నుంచి అమలు చేయనున్న రైతుభరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, కొత్త రేషన్కార్డులపై నిర్మల్ కలెక్టరేట్ సమావేశమందిరంలో ఉమ్మడి జిల్లా స్థాయి ప్రణాళిక-కార్యాచరణపై శుక్రవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఇందులో నాలుగు జిల్లాల కలెక్టర్లు అభిలాష అభినవ్, రాజర్షిషా, కుమార్దీపక్, వెంకటేష్ దోత్రే, ఎమ్మెల్సీ దండే విఠల్, నిర్మల్, ఖానాపూర్, ముధోల్, ఆదిలాబాద్ ఎమ్మెల్యేలు ఏలేటి మహేశ్వర్ రెడ్డి, వెడ్మ బొజ్జుపటేల్, రామారావ్ పటేల్, పాయల్ శంకర్, ఐటీడీఏ పీవో ఖుష్బూ గుప్తా, అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా పథకాలను పకడ్బందీగా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు.

■ అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలి ■ లబ్ధిదారులను గుర్తించాలి ■ అర్హులందరికీ సంక్షేమ పథకాలు
■ ఈ నెల 24 వరకు పూర్తి జాబితా సిద్ధం చేయాలి ■ పారదర్శకంగా ప్రభుత్వ పథకాల అమలుకు చర్యలు
■ రేషన్‌కార్డు సమస్యలు, ఎమ్మెల్యేల సూచనల మేరకు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తా
■ సంక్షేమ పథకాల అమలుపై ఉమ్మడి జిల్లా కలెక్టర్లు, అధికారులతో సమీక్షా సమావేశంలో ఇన్‌చార్జీ మంత్రి సీతక్క



## నవోదయ పరీక్షకు సర్వం సిద్ధం

6

■ ఉమ్మడి జిల్లాలో 24 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు
■ పరీక్షకు 5,191 మంది విద్యార్థులు
■ గంట ముందే పరీక్ష కేంద్రంలోకి అనుమతి
■ హాల్‌టికెట్, 'ఆధార్' తప్పనిసరి..
■ పరీక్షకు సంబంధించిన ఏర్పాట్లు పూర్తి

## తప్పుడు అఫిడవిట్ సమర్పిస్తే చట్టపరమైన చర్యలు

3లో

■ బ్యాంకుల వద్ద భద్రతా ప్రమాణాలు పాటించాలి
■ ప్రతీ ఏటీఎం వద్ద సెక్యూరిటీ గార్డు, సీసీ కెమెరాలు, అలారం సిస్టం ఏర్పాటుచేయాలి
■ రామగుండం పోలీస్ కమిషనర్ శ్రీనివాస్



తమపై ఎలాంటి పోలీసు కేసులు లేవు అని క్లియరెన్స్ నిమిత్తం కొంతమంది తప్పుడు అఫిడవిట్‌లు సమర్పించడం జరుగుతుందని, అటువంటి వారిపై చట్టపరమైన కఠిన చర్యలతో పాటు కేసులు నమోదు చేయడం జరుగుతుందని రామగుండం సీపీ శ్రీనివాస్ తెలిపారు. బ్యాంకుల వద్ద తప్పకుండా భద్రతా ప్రమాణాలు పాటించాలని ఆయన సూచించారు.

## ఆర్థిక ఇబ్బందులతో భార్యాభర్తల ఆత్మహత్య



11

## మెస్రం వంశీయుల తిరుగుపయనం

■ కలమడుగుకు చేరుకున్న వంశీయులు
■ 28 నుంచి నాగోబా జాతర ప్రారంభం
■ పవిత్రమైన ఝరిలో గంగాలం సేకరణ

*నాగోబా జాతర పురస్కరించుకుని నాగదేవతను గోదావరి జలాలతో అభిషేకించడం కోసం మెస్రం వంశీయులు మంచిర్యాల జిల్లా జన్నారం మండలం కలమడుగు గోదావరి నది హస్తలమడుగు నుంచి జలాలు సేకరించారు. కలశంలో గోదావరి నీటిని నింపారు. దానిని కర్రకు కట్టి పూజలు చేశారు. అనంతరం వరుస క్రమంలో తిరుగు పయనమయ్యారు.*



3లో

## గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం

■ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నాం ■ నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యం
■ ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ ■ పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

గ్రామాలను సుందరంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందని, అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతీ హామీని దశల వారీగా నెరవేరుస్తున్నామని ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ పేర్కొన్నారు. శుక్రవారం ఉట్నూరు మండలంలోని దంతన్‌పల్లి గ్రామంలో రూ. 20 లక్షల వ్యయంతో నిర్మించనున్న సీసీ రోడ్డు, డ్రైనేజీ పనులకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ. గ్రామాలను సుందరంగా తీర్చిదిద్దేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని అన్నారు.






# బ్యాంకులు, ఏటీఎంల భద్రతా ప్రమాణాలు పాటించాలి

## ప్రతీ ఏటీఎం వద్ద సెక్యూరిటీ గార్డు, సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలి - రామగుండం సీపీ శ్రీనివాస్

**మంచిర్యాల, జనవరి 17 (ప్రభాత సమాచారం)**
బ్యాంకు అధికారులు సిబ్బంది, పోలీస్ అధికారులతో సమన్వయంతో పనిచేస్తే నేరాలను నియంత్రించవచ్చని రామగుండం పోలీస్ కమీషనర్ శ్రీనివాస్ పేర్కొన్నారు. శనివారం ఆయన పోలీసు కార్యాలయంలో కమిషనరేట్ పరిధి లోని పెద్దపల్లి, మంచిర్యాల జోన్ వ్యాప్తంగా ఉన్న ఏసీపీలు వివిధ బ్యాంకుల్లో పని చేస్తున్న బ్యాంకు అధికారులతో బ్యాంకుల, ఏటీఎంల వద్ద భద్రతా ప్రమాణాలు, సిసి కెమెరాల ఏర్పాటు, ఆర్థిక నేరాలు, గతంలో రామగుండం పోలీస్ కమీషనరేట్ పరిధిలో జరిగిన బ్యాంకు, ఏటీఎంకు సంబంధించిన నేరాల గురించి, భవిష్యతులో తీసుకోవలసిన భద్రత ఏర్పాట్లు, తీసుకోవలసిన జాగ్రత్తలపై, తదితర అంశాలపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ...రామగుండం పోలీస్ కమీషనరేట్ పరిధి పెద్దపల్లి జోన్ లో 109 బ్యాంకు లు, 79 ఏటీఎం సెంటర్స్ ,మంచిర్యాల జోన్ పరిధిలో 109 బ్యాంకు లు, 89 ఏటీఎం సెంటర్స్‌లను గుర్తించడం జరిందని అన్నారు. బ్యాంకులు, ఎటిఎంల వద్ద పాటించాల్సిన భద్రతా ప్రమాణాలు బ్యాంకుల వద్ద భద్రతా ప్రమాణాలు తూచ తప్పకుండా పాటించాలని, ఎటిఎం కేంద్రాల వద్ద కచ్చితంగా గార్డును నియమించాలని సిపి గారు ఆదేశించారు. నిరంతరం సెక్యూరిటీ గార్డు, సిసి కెమెరాలు, అలారం సిస్టం ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. రామగుండము కమీషనరేట్ పోలీసులు నిర్వహించిన ఆడిట్‌లో దాదాపు బ్యాంకులు, ఏటీఎంలలో అధిక నాణ్యత లేని సీసీ కెమెరాలు ఉన్నాయని, చాలా బ్యాంకుల వద్ద సెక్యూరిటీ గార్డులు లేరని ఈ సమావేశం అనంతరం అన్ని ఎటిఎంలలో, బ్యాంకులలో అలారం సిస్టమ్‌ల తో పాటు సిసిటివి కెమెరాలను తప్పనిసరిగా ఏర్పాటు చేయాలన్నారు. సెక్యూరిటీని నియమించాలని, దోపిడీ సమయంలో సిబ్బంది ఎలా ప్రతిస్పందించాలో దానిపై ఉద్యోగులకు శిక్షణ ఇవ్వాలని సూచించారు. లోపలికి వచ్చే వ్యక్తులను తనిఖీ చేయడానికి డ్యూటీలో ఉన్న గార్డుకు బ్యాంకు ప్రవేశ ద్వారం వద్ద డోర్ ఫ్రేమ్ మెటల్ డిటెక్టర్‌ను ఏర్పాటు చేయాలన్నారు. సెక్యూరిటీ గార్డును బ్యాంక్ లేదా సెక్యూరిటీ ఏజెన్సీ నియమించినప్పటికీ, అతని వ్యక్తిగత సమాచారం యొక్క పూర్తి రికార్డు, అతని ఫొటోతో పాటు, బ్యాంక్ వద్ద ఉంచాలని సూచించారు. కొత్తగా నియమితులైన వారు లేదా తాత్కాలిక ప్రాతిపదికన నియమించబడిన వారి పట్ల మరింత జాగ్రత్తగా ఉండండి. చాలా నేరాలలో నిందితులు సీసీటీవీలపై స్ప్రే చేసి సిసిటివిలు పని చేకుండా చేసి దొంగాతలకు పాల్పడుతారని, అదేవిధంగా డీవీఆర్‌లను దొంగిలించి ధ్వంసం చేస్తారని, అవి కనిపించేలాగా కాకుండా సీక్రెట్ ప్రాంతాలలో ఉంచాలన్నారు. అటెన్షన్ డైవర్షన్ గ్యాంగ్‌లో భాగమైన నిజమైన కస్టమర్‌లు, అనుమానాస్పద వ్యక్తులను గుర్తించడానికి, ఆయుదాలు ఉపయోగంపై సెక్యూరిటీ గార్డులకు శిక్షణ ఇవ్వాలని,సెక్యూరిటీ గార్డ్, బ్యాంకు లోపల మరియు బయట పరిసరాలను, వ్యక్తులను వారి కదలికలు, ప్రవర్తనలను గమనిస్తూ ఉండాలి. బ్యాంక్ అధికారులను కూడా ఆదేశించారు. ఏటీఎంలో డబ్బులు ఫీల్లింగ్ సమయంలో స్థానిక పోలీస్ అధికారులకు సమాచారం ఇస్తే ఆ ప్రాంతంలోని బ్లూ క్లోట్స్, పెట్రో కార్ సిబ్బందిని అప్రమత్తం చేయడం జరుగుతుందన్నారు. బ్యాంకుల నుండి బంగారం, డబ్బులు డ్రా చేసుకొని వెళ్ళే వాళ్ళను లక్ష్యంగా చేసుకుని, వారిని అనుసరించి వారిని దోచుకుంటారు. బ్యాంకు బయట వాహనాలు నిలిపే ప్రాంతాలలో కూడా సిసి కెమరాలు ఏర్పాటు చేసుకోవాల్నారు. సమావేశంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ రాజు, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘువేంద్ర రావు, ఏఆర్ ఏసీపీలు ప్రతాప్, సిసిఆర్బి ఇన్స్పెక్టర్ సతీష్ పాల్గొన్నారు.

# ఆదిలాబాద్‌లో ఎక్సైజ్ అధికారుల స్పెషల్ డ్రైవ్



**ఆదిలాబాద్, జనవరి 17 (ప్రభాత సమాచారం)**
రాష్ట్ర ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ డైరెక్టర్స్ ఆఫ్ ఎన్ఫోర్స్మెంట్ హైదరాబాద్ ఆదేశాల మేరకు 16 నుండి ఫిబ్రవరి 15వ తేదీ వరకు స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు ఆదిలాబాద్ ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి హిమశ్రీ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ డ్రైవ్ లో భాగంగా జిల్లాలో నాటుసారా తయారీ కేంద్రాలను గుర్తించి తయారీ ముడిసరుకు రవాణాను తయారీదారులపై సరఫరా దాడులపై కేసులు నమోదు చేసి బైండోవర్ నిబంధనలకు ఉల్లంఘన వారిపై చట్టరిత చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. దేశిదారు రవాణా విషయంలో ఇలాగే కఠినంగా చర్యలు తీసుకుంటామన్నారు. కచ్చితమైన ప్రణాళికలు రూపొందించి అమలు చేస్తామన్నారు.

# టీఏజీఎస్ క్యాలెండర్ ఆవిష్కరించిన మాజీమంత్రి..

**ఆదిలాబాద్, జనవరి 17 (ప్రభాత సమాచారం)**
ఆదివాసుల సంస్కృతి, సంప్రదాయాలు ప్రతిబింబించేల టీఏజీఎస్ ఆధ్వర్యంలో క్యాలెండర్ ను రూపొందించారని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, మాజీ మంత్రి జోగు రామన్న అన్నారు. శుక్రవారం బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో టీఏజీఎస్ నూతన సంవత్సర క్యాలెండర్ ను నాయకులతో కలిసి విడుదల చేశారు. ఈ సందర్భంగా క్యాలెండర్ లో పొందుపరిచిన చిత్రాలు, ఆదివాసుల ప్రాంతాల గురించి నాయకులు జోగు రామన్నకు తెలియజేశారు. ఆదిలాబాద్ జిల్లా అంటేనే ఆదివాసీ జిల్లా అని జోగురామన్న అన్నారు. తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం ఆధ్వర్యంలో ముద్రించిన క్యాలెండర్లో కుమురం భీంతో పాటు ఆదివాసుల చరిత్రలు, సంస్కృతిని చాటేల ఉన్నాయన్నారు. కార్యక్రమంలో టీఏజీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పూసం సచిన్, లంక రాఘవులు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్ ప్రహ్లాద్, సేవ్వ జగదీష్, అశోక్ స్వామి, విఠల్, వినోద్, వాఘ్మారే ప్రశాంత్ పాల్గొన్నారు.




# పని భారం తగ్గించాలని నిరసన

**బెల్లంపల్లి, జనవరి 17 (ప్రభాత సమాచారం)**
సౌత్ సెంట్రల్ రైల్వే మజ్దూర్ యూనియన్ ఆధ్వర్యంలో బెల్లంపల్లి రైల్వే స్టేషన్ ఇంజనీరింగ్ కార్యాలయం ముందు నాయకులు శుక్రవారం నిరసన కార్యక్రమం చేపట్టారు. బ్రాంచ్ చైర్మన్ నాగరాజు, కార్యదర్శి సాంబ శివుడు మాట్లాడుతూ ట్రాక్ మెయింటనర్ విభాగంలో అన్ని ఖాళీలను వెంటనే భర్తీ చేసి అదనపు పోస్టులను సృష్టించాలన్నారు. ట్రాక్ మెయింటెయినర్‌లకు పని భారం తగ్గించాలని,రోస్టర్2 షిఫ్టులుగా ఉండాలన్నారు.



# అంబేద్కర్ ఆశయ సాధన కృషి చేయాలి



**వాంకిడి, జనవరి 17 (ప్రభాత సమాచారం)**
భారతీయ బౌద్ధ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు గడపలే ప్రభాకర్ మండల కేంద్రంలోని జేత్వాన్‌బుద్ధ విహార్‌లో శుక్రవారం నిర్వహించిన బుద్ధుడు, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్క దళితుడు కృషి చేయాలని భారతీయ బౌద్ధ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు, మాజీ డిప్యూటీ కలెక్టర్ ప్రభాకర్ గడపలే అన్నారు. కార్యక్రమంలో భారతీయ బౌద్ధమసభ జిల్లా అధ్యక్షులు అశోక్ మహల్కార్ పాల్గొన్నారు.

# రుణమాఫీపై మంత్రి సీతక్క స్పందించాలి

**ఆసిఫాబాద్, జనవరి 17 (ప్రభాత సమాచారం)**
అర్హులైన రైతులకు రుణమాఫీ చేయాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం ప్రజా సంఘాల ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్ ఎదుట బైఠాయించి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బండారు రవికుమార్ మాట్లాడుతూ వ్యవసాయ అధికారుల తప్పిదాలతో అర్హులైన చాలా మంది పేద రైతులకు రుణమాఫీ కాక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వాపోయారు. జిల్లా ఇన్‌చార్జి మంత్రి సీతక్క చొరవ తీసుకుని జనవరి 31లోపు రైతులకు రుణమాఫీ అయ్యేలా చూడాలని కోరారు. లేకుంటే ఆందోళన కార్యక్రమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు.




అనంతరం డీఆర్వోకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ ధర్నా కార్యక్రమంలో జిల్లా ప్రజా సంఘాల నాయకులు దుర్గం దినకార్, మాలశ్రీ, శ్రీనివాస్, సాయి, పురుషోత్తం పాల్గొన్నారు.

# ఆదివాసీల సమస్యలపై 21 ఛలో హైదరాబాద్

**ఆదిలాబాద్, జనవరి 17 (ప్రభాత సమాచారం)**
ఆదివాసీల సమస్యల పరిష్కారానికై ఛలో హైదరాబాద్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం (టీఏజీఎస్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పూసం సచిన్ తెలిపారు. బుధవారం జిల్లా కేంద్రం లోని సుందరయ్య భవనంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ఆదివాసి వ్యతిరేక విధానాలను నిరసిస్తూ కేంద్ర ప్రభుత్వం ఉద్యోగాలలో ఆదివాసీల రిజర్వేషన్ తొలగింపుకు వ్యతిరేకంగా, ఆదివాసి చట్టాలను అమలు చేయాలన్నారు. ఐదవ షెడ్యూల్ ప్రాంతంలోని ఆదివాసీల అభివృద్ధి విద్య, వైద్యం, భూములకు పట్టాలు, ఉద్యోగ కల్పనా, బ్యాక్గ్ పోస్టులను భర్తీ చేయాలని జనవరి 21న ఛలో హైదరాబాద్ ఇందిరా పార్క్ ఎదుట జరిగే ఆదివాసీలా మహా గర్జనను తెలంగాణ జయప్రదం చేయాలనీ పిలుపునిచ్చారు. ఆదివాసీలు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలనీ కోరారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం గత పదేళ్ళ పాలనలో




ఆదివాసి హక్కులను తొలగించడం, ఆదివాసి చట్టాలను నీరుగార్చడం, ఆదివాసీలను అడవి నుండి, భూమి నుండి నిరాశ్రయులను చేయటం, అడవుల ప్రైవేటీకరణ పేరుతో నూతన అటవీ చట్టం తీసుకువచ్చి ఆదివాసీల గ్రామసభ 1/70, 5వ, 6వ షెడ్యూల్ హక్కులను కాలరాస్తుందన్నారు. ఈ పదేండ్ల పాలనలో కేంద్ర ప్రభుత్వం ఉద్యోగాలలో ఆదివాసీల రిజర్వేషన్ క్రమంగా తగ్గించడం, ప్రైవేట్ ఏజన్సీల ద్వారా కాంట్రాక్ట్ పద్దతుల్లో ఏజన్సీ ప్రాంతాల్లో ఉద్యోగాల భర్తీ చేపట్టి గిరిజన రిజర్వేషన్స్ లేకుండా చేస్తుందన్నారు. గిరిజన ప్రాంతాల అభివృద్ధికి ఏర్పాటు చేసిన ఐటిడిఎల స్వయం ప్రతిపత్తి ప్రశ్నార్ధకంగా మారిందని, ఐటిడిఎ ఉత్సవ విగ్రహాలుగా మారి నిర్వీర్యం అవుతున్నాయన్నారు. వ్యవసాయానికి బోర్లు త్రీఫేస్ కరెంటు ఇవ్వాలని, గిరిజనులందరికి షరతులు లేకుండా రుణమాఫీ చేయాలన్నారు. ప్రతి గిరిజన కుటుంబానికి ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇవ్వాలని గిరిజనులందరికీ రైతు బంధు వర్తింప చేయాలని రేషన్ కార్డు లేని గిరిజనులందరికి రేషన్ కార్డులు అందించాలన్నారు. సమస్త జిల్లా ఉపాధ్యక్షులు కోవా శకుంతల, మంజుల, నాయ కులు స్వామి, ఆశన్న, మోహన్, నాయకులు ఉన్నారు.

# గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

- ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నాం
- నియోజకవర్గ అభివృద్ధే ప్రధాన ధ్యేయం
- ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ వెల్లడి..
- పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన





**ఉట్నూర్, జనవరి 17 (ప్రభాత సమాచారం)** గ్రామాలను సుందరంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందని,అసెంబ్లీ ఎన్నికల వేళ ఇచ్చిన ప్రతి హామీని దశల వారీగా నెరవేరుస్తున్నామని ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ పేర్కొన్నారు. శుక్రవారం ఉట్నూరు మండలంలోని దంతన్ పల్లి గ్రామంలో 20 లక్షల వ్యయంతో నిర్మించనున్న సీసీ రోడ్డు, డ్రైనేజీ పనులకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ. గ్రామాలను సుందరంగా తీర్చిదిద్దేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని అన్నారు. ప్రతి గ్రామంలో రోడ్డు,డ్రైనేజీ,నీటి సమస్యలను పరిష్కరిస్తున్నామన్నారు. గత ఎన్నికలలో ఇచ్చిన ప్రతి హామీని పక్కగా అమలు చేస్తున్నామని తెలిపారు. గ్రామాలను అన్ని విధాలుగా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నామన్నారు. జైనూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బానోత్ జైవంతరావు,ఆర్టీఏ జిల్లా సభ్యులు దూట రాజేశ్వర్, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు లింగంపల్లి చంద్రయ్య, ఉట్నూర్ మండల అధ్యక్షుడు అబ్దుల్ ఖయ్యుం, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఇక్బాల్,మాజీ సర్పంచ్లు భీమన్న,జగదీష్, కాంగ్రెస్ నాయకులు ప్రభాకర్,రాజేష్, మహేందర్ పాల్గొన్నారు.

## క్రీడలను ప్రోత్సహించడం
# అభినందనీయం
### ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి..



**సారంగాపూర్, జనవరి 17 (ప్రభాత సమాచారం)** ఆలయ కమిటీ క్రీడలను ప్రోత్సహించడం అభినందనీయమని ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి అన్నారు. మండలంలోని పొట్య గ్రామపంచాయతీ పరిధిలోని బండ రేవు తండాలోని నాను మహారాజ్ 32వ జాతరకు ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి హాజరై నాను మహారాజ్, జగదంబ దేవి ఆలయలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ నిర్వాహకులు ఎంఎల్ఏ మహేశ్వర్ రెడ్డి ని శాలువా పూలమాలలతో సత్కరించారు. అనంతరం ఆటల పోటీలు ప్రారంభించారు. గెలుపొందిన జట్టుకు బహుమతులు అందజేసి మాట్లాడారు. ఆలయ నిర్వాహకులు జాతర సమయంలో కబడ్డీ, వాలీబాల్, క్రికెట్, కుస్తీ వంటి వివిధ క్రీడల నిర్వహణను యువత సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. క్రీడలతో మానసిక ఆనందం తోపాటు క్రీడాకారులకు ఉపాధి ఉద్యోగాలు సైతం లభిస్తాయని అన్నారు. గత కొన్ని సంవ్సరాలుగా ఆలయ కమిటీ క్రీడలను నిర్వహించడాన్ని అభినందించారు. అనంతరం జాతర నిర్వహణకు రూ. 32 వేలు కమిటీ సభ్యులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే నల్ల ఇంద్రకరణ్ రెడ్డి, రావుల రామ్ నాథ్,నాయకులు మెడిసెమ్మ రాజు, విలాస్, రామ్ శంకర్ రెడ్డి, గంగారెడ్డి, కె.రాజేశ్వర్ రెడ్డి, కరుణ సాగర్ రెడ్డి, వీరయ్య, ఎల్లన్న, నరేష్, విజయ్, దావూజి నాయక్, నారాయణ నాయకులు పాల్గొన్నారు.

# అప్పు చెల్లించమన్నందుకు సర్జికల్ బ్లేడ్‌తో యువకుడి దాడి



**నిర్మల్, జనవరి 17 (ప్రభాత సమాచారం)** తీసుకున్న అప్పు తిరిగి చెల్లించమని అడిగినందుకు మహిళపై ఓ యువకుడు సర్జికల్ బ్లేడ్‌తో దాడి చేశాడు. ఈ దారుణ ఘటన నిర్మల్ పట్టణం సోఫీ నగర్‌లో చోటు చేసుకుంది. ఘటన ప్రకారం నిర్మల్‌కు చెందిన దివ్య అనే మహిళ సంతోష్ అనే యువకుడికి కొంత నగదు అప్పుగా ఇచ్చింది. శుక్రవారం సంతోష్ కానీలో కనిపించగా.. తన డబ్బు తిరిగి చెల్లించాలని దివ్య పట్టుబట్టింది. దీంతో ఇద్దరి మధ్య మాట మాట పెరిగి వాగ్వివాదానికి దారి తీసింది. ఈ క్రమంలో తీవ్ర ఆగ్రహానికి గురైన సంతోష్ తన వద్ద ఉన్న సర్జికల్ బ్లేడ్‌తో దివ్యపై దాడికి తెగబడ్డాడు. కోపంతో మహిళ గొంతు కోసి పరారయ్యాడు. ఇది గమనించిన స్థానికులు వెంటనే దివ్యను స్థానిక ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం దివ్య పరిస్థితి విషమంగా ఉందని ఆసుపత్రి వర్గాలు వెల్లడించాయి.

# కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జైపాల్ రెడ్డి జయంతి



**నిర్మల్, జనవరి 17 (ప్రభాత సమాచారం)** సారంగాపూర్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం మాజీ మంత్రి జైపాల్ రెడ్డి జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా డీసీసీ అధ్యక్షులు శ్రీహరి రావు జైపాల్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జైపాల్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం ఎన్నో పోరాటాలు చేశారన్నారు. పార్లమెంట్ విలువలను కాపాడి, ఉత్తమ పార్లమెంటేరియన్‌గా నిలిచి, తన జీవితాన్ని ప్రజాసేవకు అంకితం చేసిన దివంగత మహానేత, కేంద్ర మాజీ మంత్రి జైపాల్ రెడ్డి అన్నారు. కార్యక్రమంలో సారంగాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అబ్దుల్ హాదీ,నిర్మల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సోమ భీంరెడ్డి,మాజీ జెడ్ పి టి సి పతిరెడ్డి రాజేశ్వర్ రెడ్డి ,మండల పార్టీ అధ్యక్షులు బొల్లోజి నర్సయ్య, బార్ అసోసియేషన్ అధ్యక్షులు అల్లూరి మల్లారెడ్డి, పోతరెడ్డి, మాజీ జెడ్పిటిసి రొడ్డమారుతి,దశరథ్ రాజేశ్వర్ ,నిర్మల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు ఈటల శ్రీనివాస్ ,అడెల్లి ఆలయ మాజీ చైర్మన్ శ్రీనివాస్, సాదా ప్రశాంత్, తేజు నాయక్ ,సత్యపాల్ రెడ్డి ,విలాస్, ముఖ్యార్, మసీర్,ఎర్రోళ్ల బ్రహ్మం,రాజకుమార్,కొండ శ్రీనివాస్, ముత్యం రెడ్డి,విలాస్ రావ్, రాజు, సుభాష్, అరె చిరంజీవి, నవీన్ రెడ్డి, కైలాష్, నగేష్ గుల్లె రాజన్న ,షెట్పల్లి సంతోష్, గజానంద్ దవూజీ నాయక్, తదితరులు పాల్గొన్నారు.



## తప్పుడు అఫిడవిట్ సమర్పిస్తే
# చట్టపరమైన చర్యలు
### రామగుండం పోలీస్ కమీషనర్ శ్రీనివాస్

**మంచిర్యాల, జనవరి 17 (ప్రభాత సమాచారం)** తమపై ఎలాంటి పోలీస్ కేసులు లేవు అని క్లియరెన్స్ నిమిత్తం కొంతమంది తప్పుడు అఫిడవిట్‌లు సమర్పించడం జరుగుతుందని, అటువంటి వారిపై చట్టపరమైన కఠిన చర్యలతో పాటు కేసులు నమోదు చేయడం జరుగుతుందని రామగుండం సీపీ శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధి పెద్దపల్లి, మంచిర్యాల జోన్ పరిధిలోని వారు పాస్ పోర్ట్ కోసం, ఉద్యోగ నియామకాల కోసం, బయట దేశాలకు వెళ్లడం కోసం, తదితర కంపెనీ, సంస్థలు, పరిశ్రమలలో పనిచేయడం కోసం పోలీస్ వెరిఫికేషన్ సర్టిఫికెట్ పోలీస్ క్లియరెన్స్ సర్టిఫికెట్ కోసం దరఖాస్తు లు చేసుకొనే వారు కొంతమంది వారిపై గతంలో కేసులు నమోదు కాబడిన కూడా తమపై ఏలాంటి కేసులు లేవని పోలీస్ కేసుల క్లియరెన్స్ నిమిత్తం తప్పుడు అఫిడవిట్‌లు సమర్పించడం జరుగుతుందన్నారు. రామగుండం కమిషనరేట్ స్పెషల్ బ్రాంచ్ అధికారులు, సిబ్బంది వారి దరఖాస్తు ఆధారంగా విచారణ చేసినప్పుడు కొంత మంది పై కేసులు నమోదు కాబడినవి అని గుర్తించడం జరిగింది. గతంలో కూడా తప్పుడు అఫిడవిట్ ఇచ్చిన వారిపై కేసులు నమోదు చేయడం జరిగింది. ఇప్పుడు తప్పుడు అఫిడవిట్ లు ఇచ్చిన సుమారు 20 మందిని స్పెషల్ బ్రాంచ్ వారు గుర్తించడం జరిగింది వారిపై చట్టపరమైన కేసులు నమోదు చేయడం జరుగుతుంది. భవిష్యతులో కూడా పోలీస్ వెరిఫికేషన్ సర్టిఫికెట్, పోలీస్ క్లియరెన్స్ సర్టిఫికెట్ కోసం దరఖాస్తు చేసుకునే ప్రతి ఒక్కరు తప్పుడు అఫిడవిట్ సమర్పించినట్లయితే వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది కేసులు నమోదు చేసి జైలుకు పంపడం జరుగుతుందని రామగుండం పోలీస్ కమీషనర్ గారు హెచ్చరించారు. అఫిడవిట్ నోటరీ చేసే వాళ్ళు కూడా మీ దగ్గరకు అఫిడవిట్ కోసం వచ్చే వాళ్లకు కూడా తప్పుడు సమాచారంతో అఫిడవిట్ సమర్పిస్తే విచారణలో పోలీసు వారు గుర్తించడం ద్వారా కేసులు నమోదు కాబడతాయని తెలియజేయాలని సూచించారు.

# బీసీ స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో ఉచిత శిక్షణ

**ఆదిలాబాద్, జనవరి 17 (ప్రభాత సమాచారం)** ఆదిలాబాద్ జిల్లా బీసీ స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో ఆర్ఆర్బీ, ఎస్సెస్సీ, బ్యాంకింగ్ రిక్రూట్మెంట్ ఫౌండేషన్ కోర్సుకు ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు ఆదిలాబాద్ జిల్లా బీసీ అభివృద్ధి అధికారి రాజలింగ్, బీసీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ ప్రవీణ్ కుమార్ శుక్రవారం తెలిపారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని బీసీ, ఎస్సీ, ఎస్టీ, ఈబీసీ, డిగ్రీ పాసైన అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ ఉచిత శిక్షణకు అర్హులైన అభ్యర్థులు ఈనెల 20 నుంచి ఫిబ్రవరి 9 వరకు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు. ఉచిత శిక్షణ వచ్చేనెల 15 నుంచి ప్రారంభమవుతుందని, నాలుగు నెలల ఉచిత శిక్షణ ఉంటుందని అన్నారు. అభ్యర్థులు ఆన్లైన్ వెబ్సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొన్నారు. అభ్యర్థులకు బుక్ ఫండ్, ప్రతినెలా స్టైఫండ్ ఇవ్వనున్నట్లు తెలిపారు. ఇందుకు అభ్యర్థుల తల్లిదండ్రుల ఆదాయం గ్రామీణ ప్రాంతాల్లో రూ. లక్ష 50 వేలలోపు, పట్టణ ప్రాంతాల్లో రూ.2 లక్షల లోపు ఉండాలని తెలిపారు. అభ్యర్థుల ఎంపిక విధానం రూల్ ఆఫ్ రిజర్వేషన్, ఇంటర్మీడియట్, డిగ్రీ పరీక్షలో వచ్చిన మార్కుల ఆధారంగా ఉంటుందని అన్నారు. అర్హులైన అభ్యర్థులకు సర్టిఫికెట్ వెరిఫికేషన్ ఫిబ్రవరి 12 నుంచి 14 వరకు ఉంటుందని, మరిన్ని వివరాలకు 08732-221280 ఫోన్ నంబర్‌కు సంప్రదించాలని కోరారు.

- అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలి..
- అర్హులైన లబ్ధిదారులను గుర్తించాలి
- అర్హులందరికీ సంక్షేమ పథకాలు
- ఈ నెల 24 వరకు పూర్తి జాబితా సిద్ధం చేయాలి
- ఉమ్మడి జిల్లా కలెక్టర్లు, సంబంధిత శాఖ అధికారులతో సమీక్షా సమావేశంలో జిల్లా ఇన్‌చార్జీ మంత్రి సీతక్క దిశానిర్దేశం..

# ప్రభుత్వ పథకాలు అర్హులకు అందాలి







**నిర్మల్, జనవరి 17 (ప్రభాత సమాచారం)** ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలు అర్హులైన లబ్ధిదారులకు అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను మంత్రి సీతక్క ఆదేశించారు. శుక్రవారం నిర్మల్ కలెక్టరేట్‌లో సంక్షేమ పథకాల అమలుపై ఉమ్మడి జిల్లా స్థాయి ప్రణాళిక కార్యాచరణ సమావేశంలో జిల్లా ఇన్చార్జి మంత్రి సీతక్క ఉమ్మడి జిల్లాల కలెక్టర్లు అభిలాష అభినవ్, రాజార్షి షా, కుమార్ దీపక్, వెంకటేష్ దోత్రే, ఎమ్మెల్సీ దండే విఠల్, శాసనసభ్యులు ఏలేటి మహేశ్వర్ రెడ్డి, వెద్మ బొజ్జు పటేల్, రామారావ్ పటేల్, పాయల శంకర్, అధికారులతో సమావేశం నిర్వహించారు. సమావేశంలో మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన నూతన రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా పథకాలను పగడ్బందీగా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. సంక్షేమ పథకాలు అర్హులకే అందేలా కార్యాచరణ సిద్ధం చేయాలని సూచించారు. జనవరి 26 నుంచి ప్రారంభించనున్న పథకాలను రెవెన్యూ, పంచాయతీ రాజ్, వ్యవసాయ, సంబంధిత శాఖల అధికారులంతా సమన్వయంతో పనిచేసి, లబ్ధిదారులను పకడ్బందీగా ఎంపిక చేయాలన్నారు. అర్హులైన వారందరికీ పథకాలు అందజేసే బాధ్యత అధికారులదేనన్నారు. రైతుభరోసా పథకానికి సంబంధించి సాగుకు యోగ్యంకాని భూములను గుర్తించాలని ఆదేశించారు. గ్రామాల్లో గ్రామ సభలు, పట్టణాల్లో వార్డు సభలను నిర్వహించి గుర్తించిన అర్హుల వివరాలను వెల్లడించాలన్నారు. ఎలాంటి తప్పిదాలకు తావు లేకుండా లబ్ధిదారుల ఎంపిక పూర్తి పారదర్శకంగా చేపట్టాలని సూచించారు. అలాగే ఉమ్మడి జిల్లాలో నిరుపేదలందరికీ మెరుగైన విద్య, వైద్యం, తాగునీరు, విద్యుత్, రోడ్డు సౌకర్యం తదితర వసతులు అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇటీవలే నిర్మల్ ఉత్సవాలను విజయంతంగా నిర్వహించినందుకు జిల్లా కలెక్టర్‌కు, అధికారులకు మంత్రి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం జిల్లాల కలెక్టర్‌లు రాజర్షి షా, అభిలాష అభినవ్ మాట్లాడుతూ జిల్లాలో నూతన పథకాల అమలు కోసం అర్హులను గుర్తించే ప్రక్రియ ప్రారంభించామన్నారు. పథకాల అమలుపై అధికారులకు దిశానిర్దేశం చేయడం జరిగిందని తెలిపారు. లబ్దిదారుల ఎంపిక పారదర్శకంగా చేపడతామని, జిల్లాలో నూతన రేషన్ కార్డుల కోసం 17491 దరఖాస్తులు వచ్చాయని, సర్వే ద్వారా ఇప్పటివరకు 2924 మంది అర్హులను గుర్తించనట్లు తెలిపారు. దీనికి సంబందించి సర్వే కొనసాగుతుందని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా పథకాల




లబ్దిదారుల వివరాలు గ్రామ, వార్డు సభలను నిర్వహించి గ్రామ సభల ఆమోదంతో సమగ్ర జాబితాను సిద్దం చేస్తామని తెలిపారు. ఆ తర్వాత నిర్మల్ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి మట్లాడుతూ కొత్త రేషన్ కార్డుల మంజూరు, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్ల వంటి పథకాలు అర్హులైన నిరుపేదలందరికీ అందేలా అధికార యంత్రాంగం చర్యలు తీసుకోవాలని కోరారు. క్షేత్ర స్థాయిలో లబ్దిదారుల ఎంపిక అత్యంత పారదర్శకంగా ఉండాలన్నారు. ఖానాపూర్ శాసన సభ్యులు వెద్మా బొజ్జు పటేల్ మాట్లాడుతూ సంక్షేమ పథకాల అమలులో ఏజెన్సీ ప్రాంతాల నిరుపేదలకు న్యాయం జరగాలని కోరారు. క్షేత్రస్థాయి సర్వేలో నిరుపేదలను గుర్తించి వారికి పథకాలను అమలు చేయాలన్నారు. అంతకుముందు రోడ్డు భద్రత మాసోత్సవాల పోస్టర్లను మంత్రి సీతక్క, కలెక్టర్లు, అధికారులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సమావేశంలో ఎమ్మెల్సీ దండే విఠల్, ఆదిలాబాద్, మంచిర్యాల, ఆసిఫాబాద్ జిల్లాల కలెక్టర్లు రాజర్షి షా, కుమార్ దీపక్, వెంకటేష్ ధోత్రే, జిల్లా ఎస్పీ జానకి షర్మిల, నిర్మల్, అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, కుష్బూ గుప్తా ( ఐటిడిఓ పిఓ), శ్యామలా దేవి, దీపక్ తివారి, శాసనసభ్యులు రామారావ్ పటేల్, పాయల శంకర్, అనిల్ జాదవ్‌లు, మున్సిపల్ చైర్మన్‌లు గంద్రత్ ఈశ్వర్, సత్యం, గ్రంథాలయ చైర్మన్ సయ్యద్ అర్జుమంద్ అలి, మార్కెట్ కమిటీ చైర్మన్ భీమ్ రెడ్డి, ఆనంద్ పటేల్, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాల అధికారులు పాల్గొన్నారు.

## నిర్మల్ జిల్లా కలెక్టర్ కలెక్టర్ అభిలాష అభినవ్ మాట్లాడుతూ...



నిర్మల్ జిల్లాలో నూతన పథకాల అమలుకోసం అర్హులను గుర్తించే ప్రక్రియ ప్రారంభించామన్నారు. పథకాల అమలుపై అధికారులకు దిశానిర్దేశం చేయడం జరిగిందన్నారు. లబ్దిదారుల ఎంపిక పారదర్శకంగా చేపడతామని, జిల్లాలో నూతన రేషన్ కార్డుల కోసం 17491 దరఖాస్తులు వచ్చాయని, సర్వే ద్వారా ఇప్పటివరకు 2924 మంది అర్హులను గుర్తించనట్లు తెలిపారు. దీనికి సంబందించి సర్వే కొనసాగుతుందని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లు,ఆత్మీయ భరోసా, రైతు భరోసా పథకాల లబ్దిదారుల వివరాలు గ్రామ, వార్డు సభలను నిర్వహించి గ్రామ సభల ఆమోదంతో జాబితాను సిద్ధం చేస్తామని తెలిపారు.



## మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ...

జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతు భరోసా పథకంలో భాగంగా జిల్లాలోని రెవెన్యూ గ్రామాల డాటా సంబంధిత అధికారులకు అందించడం జరిగిందని, 55 మంది విస్తరణాధికారులతో ఈ నెల 16వ తేదీ నుండి సర్వే నిర్వహించడం జరుగుతుందని, 1 లక్షా 64 వేల 141 మంది రైతులకు సంబంధించి 3 లక్షల 50 వేల 213 ఎకరాల భూమికి కార్యచరణ రూపొందించడం జరిగిందని తెలిపారు. ప్రజాపాలనలో రేషన్ కార్డు కోసం దరఖాస్తు చేసుకున్న వారి వివరాలు సేకరించడం జరుగుతుందని, ఈ క్రమంలో జిల్లాలోని 16 మండలాలో 11 వేల 767 ఇండ్లు ఉండగా 7 వేల 927 ఇండ్లు సర్వే చేయడం జరిగిందని, 7 మున్సిపాలిటీలలో 18 వేల 788 ఇండ్లు ఉండగా 14 వేల 25 ఇండ్ల నుండి వివరాలు సేకరించడం జరిగిందన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పథకంలో భాగంగా జిల్లాలో ప్రజాపాలన కార్యక్రమంలో 2 లక్షల 5 వేల 939 దరఖాస్తులు రాగా 1 లక్షా 97 వేల 954 దరఖాస్తులను పరిశీలించి 96 శాతంతో 1 లక్షా 95 వేల 890 దరఖాస్తులను సమర్పించడం జరిగిందని తెలిపారు. ప్రత్యేక బృందాల ద్వారా క్షేత్రస్థాయి పరిశీలన జరిపి లబ్దిదారుల ముసాయిదా జాబితా తయారు చేయడం జరుగుతుందని, ఈ నెల 21 నుండి 24వ తేదీ వరకు గ్రామసభలు, ఈ నెల 21 నుండి 25వ తేదీ వరకు డాటా ఎంట్రీ నిర్వహించి ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ఈ నెల 26వ తేదీన పథకాలు అమలు ప్రారంభించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.



## ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి మాట్లాడుతూ..

ఆదిలాబాద్ జిల్లాలోని 509 రెవిన్యూ గ్రామాల్లో డేటా సంబంధిత వ్యవసాయ అధికారులకు అందుబాటులో ఉంచడం జరిగిందన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతీ విస్తరణ అధికారి రెవిన్యూ అధికారితో తన పరిధిలోని గ్రామాలను సందర్శించి, ఈ జాబితాలో వ్యవసాయ యోగ్యంకానీ భూముల జాబితాను తయారు చేస్తున్నామన్నారు. జిల్లాలోని 18 మండలాలలో 102 విస్తరణ అధికారులు జనవరి 16వ తేదీ నుండి సర్వే ప్రారంభించడం జరిగిందన్నారు. దరఖాస్తుదారునికి ఇంటి స్థలం ఉందా? లేదా? ఉంటే దానికి సంబంధించిన ధ్రువపత్రంతలు ఉన్నావా? అందులో సాదా సెల్ డిడి రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్ ప్రాపర్టీ టాక్స్ గాని చాలా రకాల డాక్యుమెంట్లు పరిశీలిస్తుట్లు తెలిపారు. ఏజెన్సీ ఏరియాలో కూడా ఇంటి స్థలం ఉంటే డాక్యుమెంట్‌లను పరిశీలించి వారికి కూడా ప్రభుత్వం నుండి ఆర్థిక సహాయం అందేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు.













# విధుల్లో సమయపాలన పాటించకపోతే చర్యలు

**చెన్నూరు, జనవరి 17 (ప్రభాత సమాచారం)**
చెన్నూరు నియోజకవర్గ పరిధిలోని ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో పని చేసే వైద్యులు, సిబ్బంది సమయపాలన పాటించకుంటే కఠిన చర్యలు తీసుకుంటామని డీఎం హెచ్‌వో హరీష్‌రాజ్ అన్నారు. శుక్రవారం సామాజిక ఆరోగ్య కేంద్రంను తనిఖీ చేసి ఆసుపత్రి రికార్డులను పరిశీ లించారు. ఆయన మాట్లాడుతూ దూర ప్రాంతాల నుంచి వైద్యం కోసం వచ్చేరోగులకు సరైన సౌకర్యాలతోపాటు వైద్యం అందించాలని సూచించారు. వైద్యులు, సిబ్బంది స్థానికంగా ఉండకపోవడం, సమయపాలన పాటించకపోవడం, విధులు సక్రమంగా నిర్వర్తించకపోవడంపై ఫిర్యా దులు వస్తున్నాయన్నారు. విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సెలవుల్లో వెళ్లేవారు ముందే మంజూరు కోసం దరఖాస్తు చేసుకోవాలన్నారు. వేమనపల్లి, కోటపల్లి, అంగ్రాజ్‌పల్లి ప్రాథమిక ఆరోగ్యకేంద్రాల పరిధిలోని గర్భిణీలను ప్రసవాల కోసం చెన్నూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించాలని కోరారు. ఆసుపత్రి సూపరింటెండెంట్ సత్యనారాయణ, జగదీష్, వెంకటసాయి, సిబ్బంది, తదితరులు ఉన్నారు.



## రోడ్డు నిబంధనలు పాటించాలి : ఎంవీఐ



**వాంకిడి, జనవరి 17 (ప్రభాత సమాచారం)**
ప్రతిఒక్కరూ రోడ్డు నిబంధనలు పాటిం చాలని ఎంవీఐ మోహన్ అన్నారు. శుక్ర వారం మండలంలోని ఇందాని చౌరస్తా వద్ద రహదారి భద్రత మాసోత్సవాల సందర్భంగా వాహనదారులకు అవగా హన కల్పించారు. ఈ సంద ర్భంగా మాట్లాడుతూ వాహనదారులు మితిమీ రిన వేగంతో నడపకూడదన్నారు. మద్యం తాగి వాహనాలు నడపడం వల్ల, ఓవర్ టేక్ చేయడంవల్ల రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నాయన్నారు. వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్, సీటుబెల్టు ధరించాలన్నారు. కార్యక్రమంలో ఏఎంవీఐ రాజమల్లు, చంద్రశేఖర్, కానిస్టేబుల్‌రవి,వాజీద్ తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ హయాంలోనే అభివృద్ధి

### మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య



**నెన్నెల, జనవరి 17 (ప్రభాత సమాచారం)**
బెల్లంపల్లి నియో జకవర్గం బీఆర్ఎస్ హయాంలోనే అభివృద్ధి చెందిందని మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య అన్నారు. తాము మం జూరు చేసిన నిధులతో పనులు చేస్తూ ఎమ్మెల్యే గడ్డం వినోద్ చేసినట్టు ఫ్లెక్సీలు ఏర్పాటు చేసుకుంటున్నార న్నారు. స్థానిక నాయకులతో కలిసి శుక్రవారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడారు. 2023లో వివిధ పనుల కోసం రూ.30 కోట్ల డీఎంఎఫ్‌టీ నిధులు మం జూరు చేసినట్టు చెప్పారు. నెన్నెల మండలంలోని కొత్తగూడెం, బొప్పారం, కోనంపేట రోడ్లు, ఎర్రవాగు బ్రిడ్జీ పనులకు 2023లోనే నిధులు మంజూరయ్యాయన్నారు. అవే పనులు కొనసాగుతున్నాయన్నారు. ధాన్యం కొను గోళ్లలో రైస్‌మిల్లర్లు రూ.వంద కోట్లు స్వాహా చేసినప్పటికి అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. ధాన్యం స్కాంలో నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఎమ్మెల్యే వినోద్ స్థానికంగా నివాసం ఉండకపోవడంతో మండలానికో ఎమ్మెల్యే తయారయ్యాడని ఆరోపించారు. ఎన్నికల హామీలైన ఆరు గ్యారంటీల అమలులో ప్రభుత్వం విఫలమైందన్నారు. పూర్తిగా రుణమాఫీ చేయకుండా, రైతు భరోసా ఇవ్వకుండా ప్రభుత్వం రైతులను మోసం చేసిందన్నారు. కాంగ్రెస్ బెదిరింపులకు బీఆర్ఎస్ నాయకులు భయపడరని, ప్రజల పక్షాన నిలబడి పోరాడతామన్నారు. మండల అధ్యక్షుడు సాగర్‌గౌడ్, పీఏసీఎస్ చైర్మన్ మేకల మల్లేష్, నాయకులు రాంచెందర్, ప్రతాప్‌రెడ్డి, ఎండీ ఇబ్రాహీం, తిరుపతి, కొయ్యడ శ్రీనివాస్ పాల్గొన్నారు.

# అర్హులందరికీ రుణమాఫీ చేయాలి



**ఆసిఫాబాద్, జనవరి 17 (ప్రభాత సమాచారం)**
రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు అర్హులందరికీ రుణ మాఫీ అమలు చేయాలని టీఏజీఎస్(తెలంగాణ ఆదివాసీ గిరి జన సంఘం) రాష్ట్ర ఉపాధ్యక్షుడు బండారు రవికుమార్ డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ ఎదుట శుక్రవారం ధర్నా నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న రైతు రుణమాఫీ జిల్లాలో అమలు కాలేదన్నారు. నిర్లక్ష్యంగా వ్యవహరించిన వ్యవసాయశాఖ అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. వట్టివాగు గ్రామానికి చెందిన ఆదివాసీ మహిళా రైతు పేరును వ్యవసాయ అధికారులు రికార్డుల్లో తప్పుగా నమోదు చేయడంతో రుణమాఫీ కాలేదని తెలిపారు. అలాగే కౌటగూడ గ్రామానికి చెందిన ఆత్రం బాపూరావుకు రూ.3,20,000 రుణం ఉండగా, రూ.1,20,00 చెల్లించినా మిగితా రూ. రెండు లక్షలు మాఫీ కాకపోవడం బాధాకరమన్నారు. జిల్లా ఇన్చార్జి మంత్రిగా ఉన్న సీతక్క రైతులను ఆదుకోవాలని కోరారు. జనవరి 31లోగా అర్హులైన రైతులందరికీ రుణమాఫీ చేయని పక్షంలో ఉద్యమం ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అనంతరం కలెక్టరేట్లో డీఆర్డీవో దత్తారాంకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో నాయకులు మాలశ్రీ, శ్రీనివాస్, గణపతి, దినకర్, సాయికృష్ణ, శ్రావణి, పురుషోత్తం, హన్మంతు, ఆనంద్ కుమార్, అనిత, పలు గ్రామాల రైతులు పాల్గొన్నారు.



## ఇంద్రవెల్లి మార్కెట్ కమిటీ చైర్మన్
## ముఖాడే ఉత్తంకు సన్మానం

**ఇంద్రవెల్లి, జనవరి 17 (ప్రభాత సమాచారం)**
ఇంద్రవెల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ముఖాడే ఉత్తంను హెడ్ సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షుడు జాదవ్ శ్రీకాంత్ శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శాలువాతో సత్కరించి, శుభాకాంక్షలు తెలిపారు. సొసైటీ డైరీనిఅందజేసి, నూతన సంవత్సర క్యాలెండర్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో హెడ్ సొసైటీ సభ్యులు రాథోడ్ శ్రీకాంత్,సోన్ కాంబ్లే వికాస్,సామాజిక కార్యకర్త సోన్ కాంబ్లే సూరజ్, గాయక్వాడ్ బాబాసాహెబ్, బాలాజీ పాల్గొన్నారు.

## సీపీఎం రాష్ట్ర మహాసభల
## పోస్టర్ల ఆవిష్కరణ




**శ్రీరాంపూర్, జనవరి 17 (ప్రభాత సమాచారం)**
కమ్యూనిస్టులు రాజ్యాధికారం చేపట్టినప్పుడే దేశాభివృద్ధి సాధ్యమవుతుందని సీపీఎం జిల్లా కార్యదర్శి సంకె రవి అన్నారు. ఈనెల 25 నుంచి 28వ తేదీ వరకు సంగారెడ్డిలో జరిగే రాష్ట్ర 4వ మహాసభల పోస్టర్‌ను శ్రీరాంపూర్‌లోని పార్టీ కార్యాల యంలో విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్, బీజేపీ, టీడీపీ, బీఆర్ఎస్ పాలనలో రాష్ట్రం మరింత బీదరికంగా మారిందని ఆరోపించారు. నిరుద్యోగం, అత్యాచారాలు, హత్యలు, గంజాయి, దోపిడీ, మోసాలు పెరిగి పోయాయన్నారు. గిట్టుబాటు ధర లేక రైతు లు ఆత్మహత్యలు చేసుకుంటున్నారన్నారు. వైద్యం, విద్య వ్యాపారంగా మారిందన్నారు. కమ్యూనిస్టు పార్టీలకు అధికారం ఇస్తే అభివృద్ధి సాధ్య మవుతుందన్నారు. మహాసభలను విజయవంతం చేయాలని కోరారు. నాయకులు చందు, రంజిత్ కుమార్, శ్రీనివాస్, బోండ్ల సరిత, కాసిపేట రాజేశం, సతీష్ పాల్గొన్నారు.

## షార్ట్‌సర్క్యూట్‌తో ఇల్లు దగ్ధం

**సారంగాపూర్, జనవరి 17 (ప్రభాత సమాచారం)**
మండలంలోని బీరవెల్లి గ్రామానికి చెందిన గాడి లక్ష్మి, గొడ్డు చిన్న అమ్మాయికి చెందిన రేకుల ఇళ్లు షార్ట్ సర్క్యూట్తో దగ్ధమైనట్లు ఆర్ఎస్ఐ నర్సయ్య తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. లక్ష్మి, చిన్న అమ్మాయి వ్యవసాయ కూలీలు. శుక్రవారం ఇంటికి తాళం వేసి పనులకు వెళ్లారు. గంట తర్వాత ఇంట్లోంచి పొగలు రాగా స్థానికులు గమనించారు. తాళం పగుల గొట్టి మంటలను అదుపుచేశారు. ప్రమాదంలో నిత్యావసరాలు, దుస్తులు, కూలర్, టీవీ, ఫ్యాన్ కాలిబూడిదయ్యాయి. సుమారు రూ.2లక్షల ఆస్తినష్టం జరిగినట్లు ప్రాథమికంగా నిర్ధారించామని ఆర్ఎస్ఐ తెలిపారు.



## 'వేల గొంతుకలు.. లక్ష డప్పులు'
## విజయవంతం చేయాలి



**తిర్యాణి, జనవరి 17 (ప్రభాత సమాచారం)**
హైదరాబాద్‌లో ఫిబ్రవరి7న నిర్వహించే 'వేల గొంతుకలు.. లక్ష డప్పులు' కార్యక్రమాన్ని మండలంలోని మాదిగలందరూ హాజరై విజయ వంతం చేయాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి సతీష్, జిల్లాఅధ్యక్షుడు కేశవరావు పిలుపునిచ్చారు. శుక్రవారం మండలం కేంద్రంలో డప్పులతో భారీర్యాలీ నిర్వహిం చారు. అనంతరం కుమరంభీం విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ హైదరాబాద్‌లో నిర్వహించే కార్యక్ర మంలో పెద్దసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో నాయకులు అశోక్, ఎల్లయ్య, వెంకటేశం, రాయలింగు, బాబు, లింగేష్, అంజయ్య, ఆశాలు పాల్గొన్నారు.

## వైభవంగా గణతంత్ర
## వేడుకల నిర్వహణ

**ఆసిఫాబాద్, జనవరి 17 (ప్రభాత సమాచారం)**
బెల్లంపల్లి ఏరియాలో గణతంత్ర దినోత్సవం వైభవంగా నిర్వహించనున్నట్లు ఏరియా జనరల్ మేనేజర్ శ్రీనివాస్ తెలిపారు. గోలేటి టౌన్షిప్లోని జీఎం కార్యాలయంలో శుక్రవారం గణతంత్ర వేడుకల ఏ ర్పాట్లపై అన్ని విభాగాల అధికారులతో సమీక్ష నిర్వహించారు. జీఎం మాట్లాడుతూ అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. భీమన్న స్టేడియాన్ని సిద్ధం చేయాల ని సూచించారు. విద్యార్థుల పిరమిడ్, పరేడ్ నృత్యాలు ఆకర్షణీయంగా ఉండేలా చూడాలన్నారు. గోలేటి, మాదారం టౌన్షిప్ల నుంచి ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు అధిక సంఖ్యలో హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎస్వోటూజీఎం రాజమల్లు, పీవో నరేందర్, డీజీఎం సెక్యూరిటీ ఉమాకాంత్, పర్సనల్ మేనేజర్ రెడ్డిమల్ల తిరుపతి, సివిల్ ఎస్ఈ మదీనా బాషా, ఫైనాన్స్ మేనేజర్ రవికుమార్, ఐటీ ఇన్చార్జి ముజీబ్ పాల్గొన్నారు.



# నవోదయ పరీక్షకు.. ఉమ్మడి జిల్లాలో 24 పరీక్ష కేంద్రాలు

■ నేడు 24 కేంద్రాల్లో ప్రవేశ పరీక్ష ■ పరీక్షకు 5,191 మంది విద్యార్థులు ■ గంట ముందే లోనికి అనుమతి ■ హాల్టికెట్, 'ఆధార్' తప్పనిసరి ■ పరీక్షకు సంబంధించిన ఏర్పాట్లు పూర్తి ■ 5191 మంది విద్యార్థులు



ఆదిలాబాద్, జనవరి 17 (ప్రభాత సమాచారం)

జవహర్ నవోదయ కేంద్రీయ విద్యాలయాల్లో ఆరో తరగతిలో ప్రవేశాల కోసం ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా నిర్వహించే ప్రవేశ పరీక్షకు ఏర్పాట్లు పూర్తి చేశారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పరీక్ష పకడ్బందీగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేశారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా మొత్తం 24 సెంటర్లలో 5,191 మంది విద్యార్థులు పరీక్ష రాయనున్నారు. పరీక్షకు 220 మంది ఇన్విజిలేటర్లు, ప్రతీ సెంటర్కు ఒకరు సీఎస్, ఒకరు నోడల్ అధికారిగా వ్యవహరిస్తారు. అన్ని సెంటర్లలో సీసీ కెమెరాలు అందుబాటులో ఉన్నట్లు సంబంధిత అధికారులు తెలిపారు. శనివారం ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నారు. ఇందుకు గాను ఇప్పటికే విద్యాలయ సమితి అన్ని జిల్లాల్లో ఏర్పాట్లు చేపట్టింది. ఉమ్మడి జిల్లాకు చెందిన జవహర్ నవోదయ విద్యాలయం కాగజ్నగర్లో ఉంది. రాబోయే విద్యాసంవత్సరంలో ఆరో తరగతి ప్రవేశానికి గాను గత ఆగస్టు నెలలోనే విద్యార్థులు దరఖాస్తులు చేసుకున్నారు. ఉమ్మడి జిల్లా నుంచి 5 వేల 191 మంది పరీక్ష రాయనుండగా వారికి కోసం 24 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఉదయం 11 గంటల 30 నిమిషాల నుంచి 1గంటల 30 నిమిషాల వరకు పరీక్ష కొనసాగుతుంది. ఇప్పటికే హాల్ టికెట్లను ఆన్లైన్ లో పొందుపరిచారు. ఇదిలా ఉంటే కొత్త జిల్లాల్లో ప్రవేశ పరీక్షకు సంబంధించి సన్నాహక సమావేశాలు పూర్తి చేశారు.

**సమయానికి కేంద్రాలకు చేరుకోవాలి...**

ఈ సందర్భంగా డీఈఓ ప్రణీత మాట్లాడుతూ జిల్లాలో నవోదయ పరీక్షకు అన్ని ఏర్పాట్లు చేశామన్నారు. జిల్లా వ్యాప్తంగా 1170 మంది విద్యార్థులకు గాను 5 కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో గర్ల్స్ హైస్కూల్, లిటిల్ ఫ్లవర్, చావర అకాడమితో పాటు ఇచ్చోడ, ఉట్నూర్లో కేంద్రాలను ఏర్పాటు చేసి సౌకర్యాలు కల్పించడం జరిగిందన్నారు. పరీక్షల సూపరింటెండెట్లు, పరిశీలకులను కూడా నియమించమన్నారు. విద్యార్థులు పరీక్ష సమయానికి కేంద్రాలకు చేరుకోవాలని సూచించారు. ఆలస్యం అయితే కేంద్రాల్లోకి అనుమతి ఉండదని పేర్కొన్నారు.

**ఇవే పరీక్షాకేంద్రాలు...**

ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా మొత్తం 24 పరీక్షాకేంద్రాలు ఏర్పాటు చేశారు. 5,191 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కానున్నారు. పరీక్ష ఉదయం 11.30 నుంచి మధ్యాహ్నం 1.30గంటల వరకు నిర్వహిస్తారు. పరీక్ష సమయం కంటే గంట ముందే విద్యార్థులను సెంటర్లలోకి అనుమతిస్తారు. కుమురంభీం ఆసిఫాబాద్ జిల్లాలో ఆరు సెంటర్లు ఏర్పాటు చేశారు. ఆసిఫాబాద్లో రెండు సెంటర్లు ఏర్పాటు చేయగా, 'ఇందులో సెయింట్ మేరీ స్కూల్లో 158 మంది, తెలంగాణ మోడల్ స్కూల్ 192 మంది పరీక్ష రాయనున్నారు. కాగజ్నగర్లో రెండు సెంటర్లు ఏర్పాటు చేయగా, ఇందులో జవహర్ నవోదయ స్కూల్లో 240 మంది, సెయింట్ క్లాయిట్ పాఠశాలలో 251 మంది పరీక్షకు హాజరవుతారు. సిర్పూర్ (టీ)లో రెండు సెంటర్లు ఏర్పాటు చేయగా, గిరిజన బాలుర గురుకులంలో 158 మంది, గిరిజన బాలిక ల గురుకుల పాఠశాలలో 150 మంది పరీక్షలు రాయనున్నారు. ఉట్నూర్లో లాజీ బాబా ్ స్కూల్లో పరీక్ష కేంద్రం ఏర్పాటు చేయగా 263 మంది హాజరు కానున్నారు. ఆదిలాబాద్లో మూడు కేంద్రాలు ఏర్పాటు చేయగా, ఇందులో చౌర్య అకాడమీ (మావలా రోడ్డు)లో 240 మంది, లిటిల్ ఫ్లవర్ స్కూల్లో 192 మంది, ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో 204 మంది విద్యార్థులు పరీక్షకు హాజరవుతారు. బోథ్ లోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో ఒక కేంద్రం ఏర్పాటు చేయగా 271 మంది పరీక్షలు రాయనున్నారు.

నిర్మల్లో రెండు కేంద్రాలు ఏర్పాటు చేయగా ఎన్టార్ థామస్ ఉన్నత పాఠశాలలో 264 మంది, విజయ హైస్కూల్లో 272 మంది పరీక్షలకు హాజరవుతారు. భైంసాలో మూడు కేంద్రాలు ఏర్పాటు చేయగా వాసవీ హైస్కూల్లో 240 మంది, వేదం హైస్కూల్లో 240 మంది, అల్ఫోర్స్ హైస్కూల్లో 217 మంది, ఖానా పూర్ వాసవీ హైస్కూల్ పరీక్ష కేంద్రం ఏర్పాటు చేయగా 246 మంది పరీక్ష రాయనున్నారు. లక్సెట్టిపేటలో రెండు కేంద్రాలు ఏర్పాటు చేయగా ఇందులో ట్రినిటీ హైస్కూల్లో 192 మంది, ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో 196 మంది పరీక్షలకు హాజరవుతారు. మంచిర్యాలలో ఆరు కేంద్రాలు ఏర్పాటు చేయగా ఇందులో క్యారిమెల్ హైస్కూల్లో 216 మంది, ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో 229 మంది పరీక్షలకు హాజరుకానున్నారు. చెన్నూర్లో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఒక పరీక్ష కేంద్రం ఏర్పాటు చేయనుండగా 145 మంది, మందమర్రిలో తెలంగాణ మోడల్ స్కూల్లో ఒక పరీక్ష కేంద్రం ఏర్పాటు చేయనుండగా 143 మంది పరీక్షలు రాయనున్నారు. బెల్లంపల్లిలో ఒక పరీక్ష కేంద్రం ఏర్పాటు చేయగా సెయింట్ మేరీ హైస్కూల్లో 262 మంది విద్యార్థులు పరీక్ష రాయనున్నారు.



## 'మానవ సేవే మాధవ సేవ'

ఆసిఫాబాద్, జనవరి 17 (ప్రభాత సమాచారం)

మానవ సేవే మాధవ సేవ అని ఎమ్మెల్యే కోవ లక్ష్మి అన్నారు. జిల్లా కేంద్రంలోని ప్రేమల గార్డెన్ ఆవరణలో శుక్రవారం నిర్వహించిన జగద్గురు నరేంద్ర చార్యాజీ మహారాజ్ పాదుక దర్శన కార్యక్రమానికి హాజరయ్యారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతిఒక్కరూ ఆధ్యాత్మికత అలవర్చుకుని, దైవమార్గంలో నడవాలని సూచించారు. మహనీయులను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. అనంతరం సంస్థ ఆధ్వర్యంలో పేదలకు కుట్టు మిషన్లు పంపిణీ చేశారు. అంతకు ముందు సాయిబాబా ఆలయం నుంచి ప్రధాన కూడళ్ల మీదుగా ప్రేమల గార్డెన్ వరకు శోభాయాత్ర నిర్వహించారు. జిల్లా అధ్యక్షుడు చందనకడ్ బాలాజీ, దిలీప్ గైక్వాడ్, వాష్లే పాల్గొన్నారు.

## భావితరాలకు సంస్కృతి సంప్రదాయాలు అందించాలి

ఆసిఫాబాద్, జనవరి 17 (ప్రభాత సమాచారం)

గిరిజన సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించాలని ఏఎస్పీ చిత్తరంజన్ అన్నారు. మండలంలోని మోహింద గ్రామంలో శుక్రవారం చౌరస్తా బ్యాండ్ సంస్థ నిర్వాహకులు మా భూమి సినిమాలోని పల్లెటూరి పిల్లగాడ పాటను నూతనంగా చిత్రీకరించారు. ఏఎస్పీ మాట్లాడుతూ గోండి భాషతోపాటు ఆదివాసీల ఆచారాలు నేర్చుకోవాలనే ఆసక్తి ఉందని తెలిపారు. అనంతరం గ్రామస్తులకు దుప్పట్లు, పిల్లలకు బొమ్మలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో లండన్, స్వీడన్కు చెందిన సంగీత దర్శకులు బెన్, ఆన్, సినీ గేయ రచయిత అక్కల చంద్రమౌళి, ఎస్సై శ్రీకాంత్, ఎన్ఆర్టీవోలు సరోజారాణి, శ్రీనివాస్, అర్జు తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుల సమస్యల పరిష్కారమే లక్ష్యం



శ్రీరాంపూర్, జనవరి 17 (ప్రభాత సమాచారం)

సింగరేణి కార్మికుల సమస్యల పరిష్కారమే తమ సంఘం లక్ష్యమని ఐఎన్టీయుసి శ్రీరాంపూర్ ఏరియా బ్రాంచ్ ఉపాధ్యక్షుడు శంకర్ రావు స్పష్టం చేశారు. శుక్రవారం ఏరియాలోని ఆర్కెన్యూ టెక్ గనిలో నిర్వహించిన భాయి బాట కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. గనిలోని ఇంజనీరింగ్, టెండల్, మైనింగ్ స్టాఫ్, ట్రామర్, కోల్ కట్టర్ ఎలక్ట్రీషన్ సర్దార్, షిఫ్ట్ కార్మికులను కలిసి వారి సమస్యలను తెలుసుకున్నారు.

## పారిశుధ్య సమస్య తలెత్తకుండా చూడాలి

జైపూర్, జనవరి 17 (ప్రభాత సమాచారం)

గ్రామాల్లో పారిశుద్ధ్య సమస్య తలెత్తకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వరరావు తెలిపారు. శుక్రవారం జైపూర్ మండలంలోని రామారావు పేట, ఇందారం గ్రామాలలో ఆయన పర్యటించారు. పారిశుద్ధ్య కార్యక్రమాలను పరిశీలించి తడి చెత్త, పొడి చెత్తను వేరువేరుగా సేకరించాలని పేర్కొన్నారు. ప్లాస్టిక్ కవర్లు, వ్యర్థాలు లేకుండా చూసుకోవాలని పంచాయతీ కార్యదర్శికి సూచించారు.

## ఓరియంట్ ఎన్నికలపై వీడిన ఉత్కంఠ

కాసిపేట, జనవరి 17 (ప్రభాత సమాచారం)



దేవాపూర్ ఓరియంట్ సిమెం ట్ కంపెనీ గుర్తింపు సంఘం ఎన్నికలపై నెలకొన్న ఉత్కంఠకు తెరపడింది. ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని కార్మిక శాఖ కార్యాలయంలో శుక్రవారం జరిగిన సమావేశంలో డిప్యూటీ లేబర్ కమిషనర్ ఈశ్వరమ్మ ఎన్నికల ప్రక్రియపై వివరాలను వెల్లడించారు. ఈ నెల 28న ఓట రు జాబితా ప్రదర్శనతోపాటు కార్మిక సంఘాలకు గుర్తుల కేటాయింపు, గేట్ మీటింగ్ల తేదీలను ప్రకటించనున్నట్లు తెలిపారు. 2024 ఆగస్టు 24లోపు కంపెనీలో పనిచేస్తున్న 265 మంది ఉద్యోగులు మాత్రమే ఓటు హక్కుకు అర్హులని తెలిపారు. ఓరియంట్ కంపెనీలో పది కార్మిక సంఘాలుం డగా ఐదు యూనియన్లు పోటీ చేసేందుకు అర్హత సాధిం చాయన్నారు. ఫిబ్రవరి మొదటి వారంలో ఓరియంట్లో గుర్తింపు సంఘం ఎన్నికలు నిర్వహించేందుకు అధికారులు సన్నాహాలను ప్రారంభించారు. దీంతో కార్మిక సంఘాల నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఓరియంట్ సిమెంట్ కంపెనీ పర్మినెంటు వర్కర్స్, లోకల్ యూనియన్, కంపెనీ స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్, తెలంగాణ ఓరియంట్ సిమెంట్ కంపెనీ స్టాఫ్ వర్కర్స్ ఎంప్లాయిస్ యూనియన్, ద లోకల్ ఓరియంట్ కంపెనీ ఎంప్లాయిమెంట్ వర్కర్స్యూనియన్ల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, సిమెంటు కంపెనీ అధికారులు ఉమాశంకర్రావు, సంతోష్రెడ్డి పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు నిర్మాణ పనులకు భూమి పూజ చేసిన ఏలేటి



నిర్మల్, జనవరి 17 (ప్రభాత సమాచారం)

దిలావర్పూర్ మండలం సిర్గాపూర్ గ్రామంలో రూ. 20 లక్షల నిధులతో నిర్మించనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శుక్రవారం ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి భూమి పూజ చేశారు. నియోజకవర్గంలోని ప్రతీ మారుమూల గ్రామానికి రోడ్డు సౌకర్యం కల్పిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నల్ల ఇంద్రకరణ్ రెడ్డి, రావుల రాంనాథ్, మెడిసెమ్మ రాజు, సత్యం చంద్రకాంత్, రాజేష్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## సమాచార హక్కు చట్టం కమిటీ ఎన్నిక




నిర్మల్, జనవరి 17 (ప్రభాత సమాచారం)

శుక్రవారం నిర్మల్ కేంద్రంలో సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ భారత్లో యువకులు సభ్యత్వం తీసుకొని సమాచార హక్కు చట్టంలో తెలంగాణ రాష్ట్ర ఆక్టివిటీ ప్రెసిడెంట్ సయ్యద్ హైదర్ ఆధ్వర్యంలో చేర్పించారు. ఈ చట్టం బడుగు బలహీన వర్గాలకు ఆయుధమని, చట్టం వల్ల వాస్తవాలను బయటకి తీయవచ్చన్నారు. ప్రతీ ఒక్కరు సమాచార హక్కు చట్టం గురించి తెలుసుకోవాలన్నారు. సమాచారమనేది ప్రతీ ఒక్కరికి అవసరమని అన్నారు. సమాచార హక్కు చట్టంతో పూర్తిగా సమాచారం తెలుసుకోవచ్చని అన్నారు. నూతన జిల్లా అధ్యక్షులు సిహెచ్ వినోద్ కుమార్, జనరల్ సెక్రెటరీ మహమ్మద్ మూసెబ్, వైస్ ప్రెసిడెంట్ సూర్యనారాయణ, సోఫీ మహమ్మద్ ఇలియాస్, వర్కింగ్ ప్రెసిడెంట్ అబ్దుల్ సాదిక్, సెక్రటరీ సయ్యద్ హుజూర్, సోఫీ మహమ్మద్ ఇమ్రాన్, మహమ్మద్ ఆకిఫ్, ఆర్గనైజర్ సెక్రెటరీ అబ్దుల్ రవూఫ్, జిల్లా సెక్రెటరీ సయ్యద్ హర్షద్ అహ్మద్, నిర్మల్ డివిజన్ బాడీ, నిర్మల్ డివిజన్ ప్రెసిడెంట్ జహీర్ అహ్మద్, డివిజన్ సెక్రెటరీ సూఫీ అబ్దుల్ వహీద్, డివిజన్ ఆర్గనైజ్ సెక్రెటరీ సోఫీ మహమ్మద్ అబ్దుల్ షాకీర్లను ఎన్నుకున్నారు.

## నేడు విద్యార్థుల తల్లిదండ్రులతో కలెక్టర్ టెలీకాన్ఫరెన్స్

ఆదిలాబాద్, జనవరి 17 (ప్రభాత సమాచారం)

పది పరీక్షలు సమీపిస్తున్న నేపథ్యంలో మంచి ఫలితాలు సాధించేందుకు గాను కలెక్టర్ రాజర్షి షా ఈ నెల 18న పదో తరగతి విద్యార్థుల తల్లిదండ్రులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహిస్తున్నట్లు డీఈవో టి.ప్రణీత, డీసీఈబీ సెక్రెటరీ కందుల గజేందర్ ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 నుంచి 10.30 గంటల వరకు ప్రభుత్వ యాజమాన్య పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడుతారని పేర్కొన్నారు. తల్లిదండ్రులు విధిగా ఈ కాన్ఫరెన్స్లో పాల్గొనాలని కోరారు. సెల్నంబర్ 86345 89335తో వచ్చే కాల్ లిఫ్ట్ చేయాలని సూచించారు.

# పలికితే పని చేస్తుంది!

■ వృద్ధులు, దివ్యాంగులకు ఉపయోగపడేలా రూపొందించిన ప్రాజెక్ట్
■ వాయిస్‌తో పని చేసే పరికరాన్ని తయారు చేసిన సాయిశోభిత్ ■ జాతీయ స్థాయి ప్రదర్శనకు ఎంపిక



**మంచిర్యాల, జనవరి 17 (ప్రభాత సమాచారం)**
మండలంలోని దేవాపూర్కు చెందిన డీఏవీ జ్ఞానమందిర్ విద్యార్థి ఏదులపల్లి సాయిశోభిత్ వాక్స్ లక్స్ వాయిస్ కంట్రోల్ అసిస్టెంట్ ప్రాజెక్టు ప్రదర్శించి జాతీయస్థాయికి ఎంపికయ్యాడు. రాష్ట్రస్థాయి పోటీల్లో విజయం సాధించి ఈనెల 20న పుదుచ్చేరిలో జరిగే జాతీయస్థాయి సైన్స్ ప్రదర్శనకు అర్హత సాధించాడు. వృద్ధులు, వికలాంగులకు ఉపయోగపడేలా వాయిస్ కమాండింగ్తో టీవీ, బల్బు, ఏసీతో పాటు ఇంట్లో వినియోగించే ఎలక్ట్రిక్ పరికరాల ఆపరేటింగ్ ప్రాజెక్టు రూపొందించాడు. లేవలేని, నడవలేని స్థితిలో ఉన్న వారికి ఉపయోగపడే పరికరం తయారు చేయాలని భావించాడు. పుస్తకాలు చదువుతూ ప్రాజెక్టు రూపొందించాడు. ప్రస్తుతం ఇంటిలో చప్పట్లు కొడితే, రిమోట్, సెన్సార్ల ద్వారా వస్తువులు పని చేస్తున్నాయి. వాయిస్ కమాండ్తో పనిచేసే అలాక్స లాంటి అంశాలున్న పరికరం కావాలంటే రూ.లక్షలు వెచ్చించాలి. దీంతో తక్కువ ఖర్చుతో పరికరం తయారు చేయాలని సాయి శోభిత్ భావించాడు. రూ.1,610 ఖర్చు చేసి ఆర్డినో మైక్రో కంట్రోలర్, రిలాక్స్ ఎలక్ట్రో మాగ్నటిక్ స్విచ్, హెచ్సీ 5 బ్లూటూత్ మాడ్యూల్, ఒక అడాప్టర్, సాకెట్, బల్బు, ఫ్యాన్, మినీ కాయిల్ వైర్స్ కొనుగోలు చేశాడు. వీటిని వినియోగించి పరికరం తయారు చేశాడు. ఇంటర్నెట్ లేకున్నా పని చేసే పరికరాన్ని రూపొందించాడు. దేవాపూర్ డీఏవీ జ్ఞానమందిర్ పాఠశాల నుంచి రాష్ట్ర స్థాయి పోటీలకు మూడు ప్రాజెక్టు ఎంపికైనట్లు శోభిత్ గైడ్ టీచర్, ప్రిన్సిపాల్ కిరణ్ కుమార్ తెలిపారు. వాయిస్ కంట్రోల్ అసిస్టెంట్ ప్రాజెక్ట్ దక్షిణభారత (జాతీయ స్థాయి) పోటీలకు ఎంపికైనట్లు పేర్కొన్నారు. తక్కువ ఖర్చుతో వృద్ధులు, దివ్యాంగులు వినియోగించేలా ఈ ప్రాజెక్ట్ ఉందని తెలిపారు. విద్యార్థుల్లోని ప్రతిభను వెలికితీసేందుకు కృషి చేస్తున్నామని, శోభిత్ భవిష్యత్‌లో మరిన్ని ప్రాజెక్టు రూపొందించే అవకాశముందని పేర్కొన్నారు.

## మలేషియా జైలులో
# నిర్మల్ జిల్లావాసులు
### స్వగ్రామాలకు తీసుకురావాలని ఎమ్మెల్యే వెడ్మ బొజ్జుకు కుటుంబ సభ్యుల వినతి



**కడెం, జనవరి 17 (ప్రభాత సమాచారం)**
కడెం మండలం లింగాపూర్కు చెందిన రాచకొండ నరేశ్, తలారి భాస్కర్, గుండా భూమరాజు, గురజాల రాజేశ్వర్, గురిజాల శంకర్ గత అక్టోబర్లో మలేషియా వెళ్లి అక్కడి పోలీసుల కు చిక్కారు. ఏజెంట్ల మోసానికి గురైన వీరిని కోర్టులో హాజరుపరచగా జైలు శిక్ష పడింది. ప్రస్తు తం వీరు జైలులోనే మగ్గుతుండగా బాధిత కుటుంబాలవారు ఆందోళన చెందుతున్నారు. ఎలాగైనా తమవారిని విడిపించాలంటూ కన్నీటి పర్యంతమవుతున్నారు. శుక్రవారం ప్రవాసీ మిత్ర కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు స్వదేశ్ పరికిపండ్ల, ఖానాపూర్ మండలాధ్యక్షుడు దొనికేన దయానంద్ బాధిత కుటుంబసభ్యులతో కలిసి కలెక్టరేట్ కు వచ్చారు. ఖానాపూర్ ఎమ్మెల్యే బొజ్జు దృష్టికి సమస్య తీసుకెళ్లారు. ఎమ్మెల్యే తక్షణమే ఎన్ఆర్ఎస్ఐ వింగ్ చైర్మన్ అంబాసిడర్ బీఎం. వినోదక్కుమార్కు ఫోన్లో సమాచా రమందించారు. మలేషియా ఎంబసీతో సంప్రదింపులు జరిపి సాధ్యమైనంత త్వరగా సమస్య పరిష్కారమయ్యేలా చూస్తామని హామీ ఇచ్చారు.

# ఆర్థిక ఇబ్బందులతో భార్యాభర్తల ఆత్మహత్య




**దిలావర్‌పూర్, జనవరి 17 (ప్రభాత సమాచారం)**
దిలవార్పూర్ మండలంలోని కాల్వ లక్ష్మీనరసింహస్వామి ఆలయ అటవీ ప్రాంతంలో భార్యాభర్తలు ఒకే చెట్టుకు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నారు. దిలావర్పూర్ ఎస్సై సందీప్ తెలిపిన వివరాల ప్రకారం.. సారంగాపూర్ మండలం చించోలి గ్రామానికి చెందిన రిటైర్డ్ ఆర్టీసీ కండక్టర్ కోరిపల్లి భాస్కర్రెడ్డి ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఫైనాన్షియల్ ఇష్యూస్ తాళలేక భాస్కర్రెడ్డి, ఆయన భార్య అనసూయ చెట్టుకు ఉరివేసుకొని ఆత్మహత్య చేసు కున్నారు. వ్యవసాయ పనుల నిమిత్తం అటువైపుగా వెళ్తున్న స్థానికులు శుక్రవారం చెట్టు వద్ద విగత జీవులుగా వేలాడుతున్న వారిని చూసి పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాలను పరిశీలించి.. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఇద్దరు మృతితో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

# పంటల్లో సస్యరక్షణ చర్యలు చేపట్టాలి



**ఆదిలాబాద్, జనవరి 17 (ప్రభాత సమాచారం)**
జిల్లా కేంద్రంలోని కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో జైనథ్ మండలం పార్డి(బీ), పార్డి(కే), రామాయి గ్రామాల్లో శనగ, మొక్కజొన్న, జొన్న, కంది పంటల్లో శుక్రవారం క్షేత్ర సందర్శన నిర్వహించారు. కేవీకే శాస్త్రవేత్తలు కే రాజశేఖర్, డాక్టర్ డీ మోహన్దాస్, వ్యవసాయ పరిశోధన స్థానం శాస్త్రవేత్తలు జీ ప్రవీణ్ కుమార్, డాక్టర్ జీ అనిల్కుమార్ రైతులతో కలిసి ఆయా పంటల సాగుతీరును పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. శనగపంటలో లద్దె పురుగు పచ్చపురుగులను నివారించేందుకు ఎమమెక్టిన్ చెంజోయట్ ప్లస్ నోవాల్యురనన్ను ఎకరానికి 330 మిల్లిలీటర్ల చొప్పున పిచికారీ చేసుకోవాలని సూచించారు. మొక్కజొన్న, జొన్న పంటల్లో కత్తెర పురుగు నివారణకు 3కేజీల కార్బొ ఫ్యూరాన్ గుళికలు, లింగాకర్షక బుట్టలు, మంటలను వెలిగించాలని తెలిపారు. లాపోట్ససైషలోథ్రిన్ ప్లస్, క్లోరంధని లిప్రోల్ 80మిల్లీ లీటర్లు స్పైనిటోరం 180 మిల్లీలీటర్లు పడేలా పిచికారీ చేయాలన్నారు.

# స్థలం లేని అర్హులకు ఇల్లు కట్టి ఇవ్వాలి
### ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్



**ఆదిలాబాద్, జనవరి 17 (ప్రభాత సమాచారం)**
ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో అర్హులైన, స్థలం లేని వారినీ గుర్తించి స్థలం ఇచ్చి ఇల్లు కట్టి ఇవ్వాల్సిందేనని ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ కోరారు. శుక్రవారం నిర్మల్ జిల్లాలో నిర్వహించిన ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా స్థాయి కార్యక్రమ, ప్రణాళిక సమీక్ష సమావేశం నిర్వ హించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మంత్రి సీతక్క, నాలుగు జిల్లాల కలెక్టర్లు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీ లు ఉమ్మడి అదిలాబాద్ జిల్లాకు చెందిన జిల్లా అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆదిలాబాద్ ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆదిలా బాద్ లో నెలకొన్న సమస్యలతోపాటు రైతు భరోసా, ఇందిరమ్మ ఇల్లు, ఆత్మీయ భరోసా,రేషన్ కార్డు తదితర పథకాలను పూర్తి స్థాయిలో అమలు చే యాలని కోరారు. వాస్తవానికి లబ్ధిదారు నికి ఇల్లు అవసరం ఉందనీ, ఇంటి స్థలం లేదనీ తెలిపారు ఒక్క రికి కూడా ఇంటి స్థలాలు ఇవ్వలేదని వెల్లడించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇళ్ల స్థలాల పంపిణీ పథకం అభాసు పాలు అయ్యే అవకాశం ఉందనీ అన్నారు. పేదవాడు ఇండ్ల స్థలాలు కొనుక్కోనే పరిస్థితి లేదనీ, గ్రామీణ ప్రాంతాల్లో అయితే రూపాయలు ఐదు నుంచి ఆరు లక్షల పెడితేనే కానీ ప్లాట్లు రావడం తెలిపారు. వెనుకబడిన అదిలాబాద్ జిల్లాకు మంత్రి ద్వారా ముఖ్యమంత్రికి ప్రత్యామ్నాయంగా చేసి అర్హులైన వారికి స్థలంతో పాటు ఇండ్లు మంజూరయ్యేలా చూడాలని ఈ సభా ముఖంగా కోరుతున్నామన్నారు.

## రోడ్డు ప్రమాదంలో
# ముగ్గురికి గాయాలు



**ఇంద్రవెల్లి, జనవరి 17 (ప్రభాత సమాచారం)**
మండలంలోని హీరపూర్ సమీపంలో ప్రధాన రహదారిపై శుక్రవారం సాయంత్రం ఎదురెదురుగా రెండు ద్విచక్రవాహనలు ఢీకొన్న ప్రమాదంలో ఒకరికి తీవ్ర, ఇద్దరికి స్వల్ప గాయాలయ్యాయి. స్థానికులు, ఎస్సై సునీల్ తెలిపిన వివరాల ప్రకారం.. గుడిహత్నూర్ మండలం కొల్లారి గ్రామానికి చెందిన ప్రభాకర్ ఆసిఫాబాద్ నుంచి గుడిహత్నూర్ వైపు ద్విచక్రవాహనంపై వెళుతున్నాడు. ఇచ్చోడ మండలం బోరిగాం గ్రామానికి చెందిన తండ్రీకొడుకు రాంచంద్రారెడ్డి, నితేశ్ రెడ్డి మరో ద్విచక్రవాహనంపై ఇంద్రవెల్లి వైపు వస్తున్నారు. ఈ క్రమంలో హీరపూర్ సమీపంలో ప్రధాన రహదారిపై ఎదురెదురుగా వీరి ద్విచక్రవాహనలు ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో బోరిగాం గ్రామానికి చెందిన రాంచందర్రెడ్డి కాలు విరిగింది. అతని కొడుకు నితేశ్ రెడ్డి, కొల్లారి గ్రామానికి చెందిన ప్రభాకర్కు స్వల్ప గాయాలయ్యాయి. స్థానికులు, పోలీసులు వెంటనే వీరిని చికిత్స కోసం 108 అంబులెన్స్‌లో ఆదిలాబాద్ రిమ్స్‌తరలించారు.

## గంజాయి సాగు, విక్రయం కేసులో ఒకరికి పదేళ్ల జైలు

**జైనూర్, జనవరి 17 (ప్రభాత సమాచారం)**
గంజాయి సాగుచేస్తూ విక్రయిస్తున్న వ్యక్తికి పదేళ్ల జైలు శిక్ష, రూ.లక్ష జరిమానా విధిస్తూ ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్ కోర్టు ఆసిఫాబాద్ ప్రధాన న్యాయమూర్తి ఎంవీ రమేశ్ తీర్పునిచ్చారు. జైనూర్ సీఐ రమేశ్ తెలిపిన వివరాల ప్రకారం.. జైనూర్ పోలీస్‌స్టేషన్‌లో ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న సీహెచ్ తిరుపతి తన సిబ్బందితో 2021 అక్టోబర్2న జైనూర్ మండలం కిషన్నాయక్ తండా పరిధి చింతకర్ర వ్యవసాయ క్షేత్రంలో అదే గ్రామానికి చెందిన రాథోడ్ పూల్సింగ్ గంజాయి సాగు చేస్తుండగా పట్టుకున్నారు. జైనూర్ సీఐ హనూక్ అతడిపై కేసు నమోదు చేసి కోర్టులో హాజరుపర్చారు. పీపీ జగన్ మోహన్ హన్రావ్ సాక్షులను కోర్టులో హాజరుపర్చగా నేరం చేసినట్లు రుజువైంది. దీంతో నిందితుడికి పదేళ్ల జైలు శిక్ష, రూ.లక్ష జరిమానా విధిస్తూ తీర్పు ఇచ్చారు. నిందితుడికి శిక్ష పడేలా కృషి చేసిన ప్రస్తుత ఆసిఫాబాద్ ఏఎస్పీ చిత్తరంజన్, జైనూర్ సీఐ రమేశ్, ఎస్సై సాగర్, లైజనింగ్ అధికారి రాంసింగ్ తదితరులున్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఒకరికి గాయాలు

**లక్ష్మణచాంద, జనవరి 17 (ప్రభాత సమాచారం)**
మండలంలోని వడ్యాల్‌కు చెందిన భీమన్న కనకాపూర్ వైపు వెళ్తుండగా, నిర్మల్ నుంచి లక్ష్మణచాందకు వస్తున్న మండల కేంద్రానికి చెందిన ముత్యం కనకాపూర్ జాతీయ రహదారిపై పెట్రోల్ బంక్ సమీపంలో ద్విచక్ర వాహనంతో ఢీకొట్టాడు. భీమన్న తలకు గాయమైంది.

# పండగ ముగిసింది.. పట్నం బాట పట్టిన.. పల్లె జనం



**మంచిర్యాల, జనవరి 17 (ప్రభాత సమాచారం)**
సంక్రాంతి పండుగ నేపథ్యంలో ప్రయాణికుల తిరుగు ప్రయా ణంతో బస్టాండ్లో రద్దీ నెలకొంది. హైదరాబాద్ నుంచి పండుగకు ఉద్యోగులు, విద్యార్థులు స్వగ్రామాలకు వచ్చారు. మూడు రోజుల పండుగ అ నంతరం శుక్రవారం తిరుగు ప్రయాణం అయ్యారు. మంచిర్యాల బస్టేషన్ ప్రయాణికు ల రాకతో కళకళలాడింది. రోజువారీగా మంచి ర్యాల నుంచి హైదరాబాద్కు ప్రయాణికులను గమ్యస్థానాలకు చేరవేసేందుకు 38 బస్సులు నడిపేవారు. పండుగతో బస్సులో సీట్లకు ముందుస్తుగా ఆన్లైన్లో రిజర్వేషన్ చేసుకున్నారు. బస్సుల సీట్లన్నీ నిండిపోయాయి. ఇది గమనించిన ఆర్టీసీ యాజమాన్యం ప్రయాణికు ల సౌకర్యార్థం శు క్రవారం మరో ఏడు అదనపు బస్సులను ఏర్పాటు చేశారు. శని, ఆదివారాలో ప్రయాణికుల రద్దీ ఎక్కువగా ఉండే అవకాశాలున్నాయి. ప్రయాణికుల రద్దీ దృష్ట్యా అదనపు బస్సులు నడుపుతున్నట్లు మంచిర్యాల ఆర్టీసీ డిపో మేనేజర్ జనార్దన్ తెలిపారు.

## రిమ్స్‌లో కలెక్టర్ తల్లిదండ్రులకు వైద్యపరీక్షలు

**ఆదిలాబాద్, జనవరి 17 (ప్రభాత సమాచారం)**
కలెక్టర్ రాజర్షి షా తల్లిదండ్రులు అమిత షా, బికే. షాలకు రిమ్స్ వైద్యులు శుక్రవారం వైద్యచికిత్స అందించారు. కలెక్టర్ తండ్రి దంత, నేత్ర సమస్యలతో బాధపడుతుండగా సంబంధిత వైద్య పరీక్షలు నిర్వహించారు. తల్లికి అల్ట్రాసౌండ్ స్కానింగ్ చేశారు. రిమ్స్ డైరెక్టర్ జైసింగ్ రాథోడ్ స్వయంగా దగ్గరుండి వారికి చికిత్స అందించారు.

# భక్తజన సంద్రమైన బాసర

### సెలవులు ముగియడంతో అమ్మవారి దర్శనానికి పెరిగిన భక్తుల తాకిడి

### భక్తులకు ఇబ్బందులు కలగకుండా అధికారుల ఏర్పాట్లు



**బాసర, జనవరి 17 (ప్రభాత సమాచారం)**
సంక్రాంతి సెలవులు శుక్రవారంతో ముగియనుండడం, సంక ష్టహర చతుర్థి ఉండడంతో బాసర శ్రీజ్ఞాన సరస్వతి అమ్మవారి దర్శనానికి భారీగా భక్తులు తరలివచ్చారు. గోదావరిలో పుణ్యస్నానాలు ఆచరించిన అనంతరం అమ్మ వారిని దర్శించుకున్నారు. ప్రత్యేక పూజలు చేశా రు. చిన్నారులతో అక్షర శ్రీకార పూజలు చేయిం చారు. తెలంగాణతో పాటు, ఆంధ్రప్రదేశ్ నుంచి కూడాభక్తులు తరలివచ్చారు. రద్దీకి అనుగుణంగా అధికారులు ఏర్పాట్లు చేశారు. అమ్మవారి దర్శనా నికి సుమారు రెండు గంటల సమయం పట్టింది.

**అమ్మవారికి రూ.లక్ష విరాళం...**
శ్రీజ్ఞానసరస్వతిదేవి అమ్మ వారికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం గుంటూరు జిల్లాకు చెందిన రమామూర్తి దంపతులు రూ.లక్ష చెక్కును ఆలయ ఇన్చార్జి ఈవో నవీన్ కుమార్‌కు అందజేశారు. విరాళాన్ని అన్నదానానికి వినియో గించాలని దంపతులు కోరారు. ఈసందర్భంగా వారిని అధికారులు సత్కరించి అమ్మవారి ప్రసాదం అందజేశారు.

# ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి



**మంచిర్యాల, జనవరి 17 (ప్రభాత సమాచారం)**
వాహనదారులు రోడ్డు భద్రత నియమాలు విధిగా పాటించి సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని మంచిర్యాల డీసీపీ ఎగ్గడి భాస్కర్ అన్నారు. శుక్రవారం మంచిర్యాల డీసీపీ కార్యాలయంలోని ఆయన చాంబర్లో డీసీపీ భాస్కర్తో కలిసి ర వాణాశాఖ అధికారులు రోడ్డు భద్రత ఈ మాసోత్సవాల ప్రచార కరపత్రాలు, పోస్టర్లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డీసీపీ భాస్కర్ మా ట్లాడుతూ వాహనదారులు రోడ్డు భద్రత నియమాలు పాటిస్తేనే ప్రమాదాల నివారణ సాధ్యమవుతుందని తెలిపారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్, కార్లు, ఇతర వాహన చోదకులు సీట్‌బెల్ట్ ధరించాలని వివరించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రభుత్వం విస్తృత చర్యలు చేపడుతోందని, రోడ్డు ప్రమాదాల నివారణలో వాహనదారుల పాత్ర కీలకమని అన్నారు. ఈ కార్యక్రమంలో డీటీఓ సంతోష్, ఎంవీ ఐలు రంజిత్ రెడ్డి, కిషోర్ చంద్రారెడ్డి, ఏఎంవీఐ సూర్యతేజ పాల్గొన్నారు.




## యూపీఎస్సీ సీఎస్ఈ పరీక్షకు అనుమతించాలని సైకిల్ యాత్ర

**ఆదిలాబాద్, జనవరి 17 (ప్రభాత సమాచారం)**
తనకు యూపీఎస్సీ సీఎస్ఈ పరీక్ష రాసేందుకు అవకాశమివ్వాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని విజయవాడకు చెందిన టీవీవీఎన్ కృష్ణ సుమంత్ అనే యువకుడు సైకిల్ యాత్ర చేపట్టాడు. ఈ నెల 1న చైన్నై నుంచి ఢిల్లీలోని ముఖర్జీనగర్ వరకు చేపట్టిన ఆ యువకుడి సైకిల్ యాత్ర శుక్రవారం ఆదిలాబాద్ జిల్లా కేంద్రానికి చేరింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 2020లో తనకు కరోనా పాజిటివ్ రావడంతో అప్పట్లో ఈ పరీక్షకు అధికారులు అనుమతించలేదని తెలిపాడు. పరీక్ష రాసేందుకు ప్రస్తుతం తన వయస్సు దాటిపోయిందని పేర్కొన్నాడు. దీనిపై సుప్రీంకోర్టును ఆశ్రయించడంతో పాటు పార్లమెంట్ స్టాండింగ్ కమిటీకి కూడా విన్నవించినట్లు చెప్పాడు. తనకు ప్రస్తుతం 37 ఏళ్లు వచ్చాయని, తనలాంటి అభ్యర్థులకు వయస్సు సడలింపునిచ్చి పరీక్ష రాసేందుకు అవకాశం కల్పించాలనే ఉద్దేశంతోనే సైకిల్ యాత్ర చేపట్టినట్లు తెలి పాడు. తన అభ్యర్థనను ప్రభుత్వం పరిగణనలోకి తీసుకుని న్యాయం చేస్తుందనే నమ్మకముందని అన్నాడు.

## ఎన్ఎస్‌యూఐ సభ్యత్వాన్ని ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే

**ముథోల్, జనవరి 17 (ప్రభాత సమాచారం)**
భైంసా పట్టణంలో ఎన్ఎస్యుఐ సభ్యత్వాన్ని శుక్రవారం ముథోల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్, మాజీ ఎమ్మెల్యే నారాయణరావు పటేల్ ప్రారంభించారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తుందని వెల్లడించారు. ముఖ్యంగా సంక్షేమ పథకాల అమలులో దేశంలోనే ఆదర్శంగా తెలంగాణ రాష్ట్రం నిలుస్తుందన్నారు. ఎన్ఎస్‌యూఐ నాయకులు రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలన్నారు. అదే విధంగా పార్టీ బలోపేతానికి కృషి చేయాలని నిర్దేశించిన లక్ష్యాన్ని పూర్తి చేసేందుకు కృషి చేయాలన్నారు.



## సర్వేను పరిశీలించిన కాగజ్‌నగర్ సబ్ కలెక్టర్



**కాగజ్‌నగర్, జనవరి 17 (ప్రభాత సమాచారం)**
కాగజ్‌నగర్ మండలం వంజిరి గ్రామంలో జరుగుతున్నటువంటి రైతు భరోసా సర్వేను శుక్రవారం కాగజ్‌నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్ల పరిశీలించారు. ఈ సందర్భంగా ఎలాంటి తప్పులు జరగకుండా, త్వరితగతిన సర్వేను పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు, సిబ్బందికి ఆదేశించారు. కార్యక్రమంలో తహసీల్దార్ కిరణ్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## కల్యాణ లక్ష్మి చెక్కుల అందజేత



**ముథోల్, జనవరి 17 (ప్రభాత సమాచారం)**
పేదింటి ఆడబిడ్డల కుటుంబాలకు ఆర్థిక అండగా కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులు ఉపయోగపడుతున్నాయని ఎమ్మెల్యే పవర్ రామారావు పటేల్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని భైంసా అర్బన్ మరియు రూరల్ ఆయా గ్రామాల కళ్యాణ లక్ష్మి, షాదీ ముభారక్ చెక్కుల పంపిణీలో ముఖ్య అతిథిగా పాల్గొని 169 చెక్కులను లబ్దిదారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ ఆనంద్‌రావు పటేల్, తహశీల్దార్ ప్రవీణ్, ఆయా గ్రామాల తాజా మాజీ, ప్రజాప్రతినిధులు, కౌన్సిలర్లు, సర్పంచులు, ఎంపీటీసీలు, మం డల నాయకులు, కార్యకర్తలు, ఆయా మండల సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## జీపు డ్రైవర్‌పై కేసు నమోదు

**ఆదిలాబాద్, జనవరి 17 (ప్రభాత సమాచారం)**
పరిమితికి మించి వాహనంలో ప్రయాణికులను తరలిస్తున్న జీపు డ్రైవర్ అజీజ్‌పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై ముజాహిద్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని పలు రూ ట్లలో ప్రైవేట్ వాహనాల్లో పరిమితికి మించి ప్రయాణికులను తరలిస్తున్నారు. ఇందులో భాగంగా అనుకుంట సమీపంలో శుక్రవారం వాహనాల తనిఖీ చేపట్టారు. అజీజ్ అనే డ్రైవర్ పరి మితికి మించి ప్రయాణికులను జీపులో తరలిస్తుండగా పట్టుకున్నారు. జీపును సీజ్ చేసి అజీజ్‌పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తే కఠినచర్యలు తప్పవని హెచ్చరించారు.



# కోటి రూపాయలు అడిగినా ఇస్తాను, కాని అవి మాత్రం ఇవ్వను : పవన్‌కళ్యాణ్

విజయవాడలోని ఇందిరాగాంధీ మైదానంలో 35వ బుక్ ఫెస్టివల్ ప్రారంభమయిన విషయం తెలిసిందే. ఈ బుక్ ఫెస్టివల్‌ను ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ జనవరి 2న సాయంత్రం లాంఛనంగా ప్రారంభించారు. 234 స్టాళ్లతో అనేకమంది ప్రచురణకర్తలు ఈ మహోత్సవంలో పాల్గొననున్నారు. సాహితీ నవజీవన్ బుక్ లింక్స్ అధినేత పిడికిలి రామకోటేశ్వరరావు పేరును ఈ బుక్ ఫెస్టివల్ ప్రాంగణానికి పెట్టారు. ప్రధాన సాహితీవేదికకు ఈనాడు అధినేత దివంగత రామోజీరావు పేరు పెట్టారు. విద్యార్థుల కార్యక్రమాలు జరిగే ప్రతిభా వేదికకు దివంగత పారిశ్రామిక వేత్త రతన్ టాటాపేరు పెట్టారు. ఈ పుస్తక మహోత్సవం 2వ తేదీనుంచి 12వ తేదీ వరకు జరుగనున్నాయి. అయితే ఈ బుక్ ఫెస్టివల్‌లో పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ.. కోటి రూపాయలు అయిన ఇవ్వడానికి వెనుకాడను కానీ నా దగ్గర పుస్తకాలు ఉన్న ఇవ్వడానికి ఆలోచిస్తాను. పుస్తకాన్ని ఇవ్వాలి అంటే నా సంపదను ఇచ్చినట్లే అని నాకు అనిపిస్తుంది. కర్ణుడు కవచ కుండలాలను కోసేస్తే ఎలా బాధ పడుతాడో తెలీదు కానీ.. నా పుస్తకం ఇవ్వాలంటే కింద, మీద పడిపోతాను అంత మమకారం పుస్తకాలు అంటే అని పవన్ చెప్పుకోచ్చాడు. పుస్తక పఠనం లేకపోతే నేను ఏలా ఉండేవాడినో అనిపిస్తది. నేను ఇంటర్ కూడా ఎందుకు ఆపేశాను అంటే నేను కోరుకుంటున్న చదువు పుస్తకాల్లో, క్లాస్ రూంలో లేదు అందుకే ఇంటర్ ఆపేశాను. రవీంద్రనాథ్ ఠాగూర్ స్కూలుకి వెళ్లకుండా ఇంట్లోనే కూర్చొని చదువుకున్నాడు.. నేను ఠాగూర్ గారి ప్రేరణతో ఆయన లాగే చెట్లు, మొక్కలు చూస్తూ పుస్తకాలు పెట్టుకొని ఉండిపోయాను అంటూ పవన్ కళ్యాణ్ చెప్పుకోచ్చాడు.

# ఆ విషయంలో నా మీద నాకే డౌట్ ఉండేది



# మా నాన్న బంగారం

హీరోయిన్ కీర్తి సురేశ్ ఇటీవల తన చిరకాల మిత్రుడు ఆంటోనిని పెళ్లి చేసుకున్న సంగతి తెలిసిందే. హిందూ, క్రిస్టియన్ సంప్రదాయాల్లో వీరిద్దరి పెళ్లి జరిగింది. 15 ఏళ్ల ప్రేమకథను రోజుకో ఎపిసోడ్‌లాగా కీర్తి పంచుకుంటున్నారు. బేబీజాన్ సినిమా ప్రమోషన్స్‌లో భాగంగా ఓ ఇంటర్వ్యూలో పెళ్లి విశేషాలను పంచుకున్నారు. ముఖ్యంగా క్రిస్టియన్ పద్ధతి గురించి మాట్లాడుతూ.. ఆంటోనీ కుటుంబ ఆచారాలకు అనుగుణంగా ఆ సంప్రదాయం లో పెళ్లి చేసుకున్నామన్నారు. ''క్రిస్టియన్ సంప్రదాయంలోనూ పెళ్లి చేసుకోవాలని నిర్ణయించుకున్నాక మా నాన్నతో మాట్లాడాను. 'నాన్నా.. ఈ సంప్రదాయం ప్రకారం వధువును ఆమె తండ్రి పెళ్లి వేదిక పైకి తీసుకురావాలి. నా కోసం మీరు కూడా ఆ విధంగా చేస్తారా?' అని అడిగా. 'తప్పకుండా చేస్తాను. మనం రెండు సంప్రదాయాల్లో వివాహం జరుపుతున్నాం. కాబట్టి నేను కూడా ఆ పద్ధతులు పాటిస్తాను' అని ఆయన బదులిచ్చారు. ఆ మాట నాకెంతో సంతోషాన్ని ఇచ్చింది. నేను చెప్పిన దానికి ఆయన అంగీకరిస్తారని అసలు ఊహించలేదు. కానీ ఆయన నా కోసం ఆ విధంగా చేయడం ఎంతో ఆనందాన్ని ఇచ్చింది'' అని కీర్తి సురేశ్ తెలిపారు. ఇటీవల బేబీజాన్ ఈవెంట్‌కు వెళ్లిన ఆమె పసుపుతాడు (మంగళసూత్రం)తో హాజరు కావడంపై ఆమె స్పందించారు. ''దక్షిణాదిలో ఒక సంప్రదాయం ఉంది. పెళ్లి సమయంలో వధువు మెడలో వరుడు పసుపుతాడు కడతాడు. దానిని మేమెంతో పవిత్రంగా భావిస్తాం. పెళ్లైన కొన్ని రోజులకు ఒక మంచి ముహూర్తం చూసి మంగళ సూత్రాలను బంగారు చైన్‌లోకి మార్చుకుంటాం. జనవరి చివరివరకూ మంచి రోజులు లేవు. అప్పటివరకూ నేను ఎక్కడికి వెళ్లినా పసుపు తాడు తో కనిపిస్తాను'' అని తెలిపారు.



# శృంగారంచేయకండి

**చిన్మయి శ్రీపాద**

చిన్మయి శ్రీపాద.. ఈ పేరు అంటేనే కొంతమందికి హడల్, మరికొందరికి కోపం, చిరాకు ఇంకొందరికి ప్రేమ, అభిమానం. ఈ అభిప్రాయాలన్నీ కేవలం ఆమె కళ సృజనాత్మకత గురించి మాత్రమే కాదు. ఆమె తనకంటూ ఒక అభిప్రాయం, స్టాండ్, పర్సనాలిటీని క్రియేట్ చేసుకున్నాక చాలా మందికి కంటి మీద నిద్ర లేకుండా చేస్తోంది. బహిరంగంగాను, సోషల్ మీడియా ద్వారాను ఆమె సొసైటీలో మహిళలు పేస్ చేస్తున్న సమస్యలపై పోరాటం చేస్తుంటుంది. తాజాగా ఓ నెటిజన్ చేసిన ట్వీట్ కి దిమ్మదిరిగిపోయే కౌంటర్ ఇచ్చి మరోసారి వార్తల్లో నిలిచింది. ఇంతకీ ఏం జరిగిందంటే.. 2024 సంవత్సరం పూర్తికావడంతో చాలా సంస్థలు వాళ్ళ సేల్స్, అచీవ్ మెంట్స్ తదితర అంశాలని షేర్ చేశాయి. ఈ నేపథ్యంలోనే.. ప్రముఖ హోమ్ డెలివరీ గ్రోసరీస్ సంస్థ బ్లింక్ ఇట్ సీఈఓ ఒక్క రోజులోనే తమ యాప్ ద్వారా లక్షకు పైగా కండోమ్స్ సేల్ చేసినట్లు ట్వీట్ చేశారు. ఈ క్రమంలోనే ఓ నెటిజెన్.. ఇలా అయితే వర్జిన్ అమ్మాయిలు భార్యలుగా దొరకడం కష్టమే.. అంటూ ట్వీట్ చేశాడు. దీనికి చిన్మయి స్పందిస్తూ.. ''మగాళ్లు పెళ్ళికి ముందు అమ్మాయిలతో శృంగారం చేయడం ఆపండి. మీ అన్నదమ్ముల్ని, ఫ్రెండ్స్ ని పెళ్లి అయ్యేదాకా అలాంటి పని చేయొద్దని చెప్పండి'' అంటూ స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చింది. దీంతో ఈ వార్త తెగ వైరల్ అవుతోంది. మీటూ మూవ్‌మెంట్‌లో భాగంగా ప్రముఖ తమిళ గేయ రచయిత వైరముత్తు, పలువురు ఇండస్ట్రీకి చెందిన ప్రముఖులపై ఆమె సంచలన కామెంట్స్ చేశారు. ఎందరో మహిళలలకు ఆమె అండగా నిలుస్తూ పోరాటం చేస్తున్నారు.



గాడ్ ఆఫ్ మాసెస్ నందమూరి బాలకృష్ణ నటించిన తాజా చిత్రం 'డాకు మహారాజ్' సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై సూర్య దేవర నాగవంశీ, సాయి సౌజన్య నిర్మించిన ఈ చిత్రంలో ప్రగ్యా జైస్వాల్, శ్రద్ధా శ్రీనాథ్ హీరోయిన్లుగా నటించారు. బ్లాక్ బస్టర్ డైరెక్టర్ బాబీ కొల్లి తెరకెక్కించిన ఈ చిత్రం జనవరి 12న ప్రేక్షకుల ముందుకు వచ్చి విజయాన్ని అందుకుంది. దీంతో.. ప్రజెంట్ డాకు సక్సెస్‌ను ఎంజాయ్ చేస్తున్నారు చిత్ర బృందం. దీంతో వరుసగా మీడియాతో ముచ్చటిస్తూ సందడి చేస్తున్నారు. ఈ క్రమంలోనే హీరోయిన్ శ్రద్ధా శ్రీనాథ్ తన యాక్టింగ్‌పై షాకింగ్ కామెంట్స్ చేసింది. 'ఇది నా 25వ చిత్రం. నేను స్టార్టింగ్‌లో అసలు జనాలు నన్ను ఒప్పుకుంటారా.. అంగీకరిస్తారా? నేను నిజంగా యాక్టింగ్ చేయగలనా? నాకు డౌట్ ఉండేది. చూస్తూ చూస్తూనే 25 సినిమాలు చేశాను. కొన్ని సినిమాలు విని సైన్ చేస్తాము. అందులో ముందు సైన్ చేసినవి లేట్‌గా.. త్వరగా సైన్ చేసినవి ముందు రిలీజ్ అవుతాయి. అలా వచ్చిన ఈ 25వ చిత్రం నాకు స్పెషల్. ఇది నా లైఫ్‌కు ల్యాండ్ మార్క్ చిత్రంగా మారిపోయింది. ఇది బాల సర్ వల్లే నాకు సాధ్యం అయింది. ఇందులో నటించడం నా అదృష్టంగా భావిస్తున్నాను. ఈ సినిమా అవకాశం నాకు వచ్చినప్పుడు నేను షిరిడీలో ఉన్నా. ఈ అవకాశాన్ని దేవుడే ఇచ్చి ఉంటాడు అనిపిస్తుంది. బాలకృష్ణ సర్‌తో నటించడం చాలా ఆనందంగా ఉంది' అంటూ చెప్పుకొచ్చింది.



# డిఫరెంట్ అవతారాల్లో రాంచరణ్

గ్లోబల్ స్టార్ రాంచరణ్ టైటిల్ రోల్‌లో నటిస్తోన్న చిత్రం గేమ్‌ఛేంజర్. శంకర్ దర్శకత్వం వహిస్తున్నాడు. బాలీవుడ్ భామ కియారా అద్వానీ, రాజోలు భామ అంజలి ఫీ మేల్ లీడ్ రోల్స్ పోషిస్తున్న ఈ మూవీ జనవరి 10న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో ప్రమోషన్స్‌లో భాగంగా గేమ్ ఛేంజర్ ట్రైలర్‌ను లాంచ్ చేయగా నెట్టింట మిలియన్ల సంఖ్యలో వ్యూస్‌తో దూసుకెళ్తోంది. ఈవెంట్‌లో శంకర్ మాట్లాడుతూ.. సినిమాలో రాంచరణ్ అద్భుతంగా నటించాడు. సినిమాలో మీరు స్టార్‌ను కాదు.. పాత్రను మాత్రమే చూస్తారు. రాంచరణ్ స్కీన్ ప్రెజెన్స్ కోసమే జనాలు థియేటర్లకు వస్తారని భావిస్తున్నాను. చరణ్ ప్రతీ ఫ్రేమ్‌లోనూ అద్భుతంగా కనిపిస్తున్నాడు. రాంచరణ్ డిఫరెంట్ అవతారాల్లో కనిపించనున్నాడు. గేమ్‌ఛేంజర్‌లో ఐఏఎస్ పాత్ర కోసం గడ్డం లేని చిన్న హెయిర్‌స్టైల్‌ని కోరుకున్నాము. నేను అడిగిన ప్రతీ విషయాన్ని చేయడానికి చరణ్ ఒప్పుకున్నాడు. ఇక అప్పన్న పాత్ర గేమ్ ఛేంజర్‌కు గుండెకాయలాంటిది. కడుపునిండా వంద ముద్దలు తిన్న ఏనుగు ఒక ముద్ద వదిలిపెడితే పెద్దగా దానికొచ్చే నష్టమేం లేదు. కానీ అది లక్ష చీమలకు ఆహారం నేను మిమ్మల్ని అడిగేది కూడా కేవలం ఆ ఒక్క ముద్ద మాత్రమే.. మా పార్టీ సేవ చేయడానికే కానీ సంపాదించడానికి కాదంటూ ట్రైలర్‌లో వచ్చే డైలాగ్స్ అందరినీ ఆలోచింపజేసేలా సాగుతూ సినిమాపై అంచనాలు పెంచేస్తున్నాయి.

# 12 ఏళ్లకు థియోటర్లలోకి..

తెలుగు, తమిళ ప్రేక్షకులకు పెద్దగా ఇంట్రడక్షన్ అవసరం లేని యాక్టర్ విశాల్. బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో బిజీగా ఉన్న విశాల్‌కు సంబంధించిన ఆసక్తికర వార్త ఒకటి బయటకు వచ్చింది. విశాల్ నటించిన చిత్రాల్లో ఒకటి మదగజరాజ. యాక్షన్ కామెడీ బ్యాక్ డ్రాప్‌లో వచ్చిన ఈ చిత్రాన్ని సుందర్ సీ డైరెక్ట్ చేశాడు. అంజలి, వరలక్ష్మి శరత్‌కుమార్ ఫీ మేల్ లీడ్ రోల్స్‌లో నటించగా.. సంతానం, సోనూసూద్ కీలక పాత్రల్లో నటించారు. 2013 పొంగళ్ కానుకగా జనవరిలోనే విడుదల కావాల్సిన ఈ సినిమా పలు కారణాలతో వాయిదా పడ్డది. 12 ఏండ్ల లాంగ్ గ్యాప్ తర్వాత థియేటర్లలో సందడి చేసేందుకు రెడీ అయింది. జెమినీ ఫిల్మ్ సర్క్యూట్ తెరకెక్కించిన ఈ చిత్రం జనవరి 12న గ్రాండ్‌గా విడుదల కానుంది. అజిత్‌కుమార్ నటించిన విదాముయార్చి సంక్రాంతి బరిలో నుంచి తప్పుకోవడంతో విశాల్ టీం ఈ నిర్ణయం తీసుకుందట. ఈ చిత్రానికి విజయ్ ఆంటోనీ సంగీతం అందించాడు. మరి దశాబ్దం తర్వాత థియేటర్లలోకి వస్తున్న ఈ సినిమాకు ఎలాంటి స్పందన వస్తుందనేది చూడాలి.



# రాజకీయాలకతీతంగా లబ్ధిదారులను గుర్తించాలి



## ముథోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్

**ముథోల్, జనవరి 17 (ప్రభాత సమాచారం)**
పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అందించే విషయంలో ఎలాంటి రాజకీయాలు ఉండకూడదని, రాజ కీయాలకి అతీతంగా ఇందిరమ్మ లబ్దిదారుల ఎంపిక,రేషన్ కార్డుల ప్రక్రియ చేపట్టాలని ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ సూచించారు.శుక్రవారం నిర్మల్ జిల్లా కేంద్రంలో జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఉమ్మడి అదిలాబాద్ జిల్లా స్థాయి కార్యాచరణ ప్రణాళిక సమీక్ష సమావేశంలో పాల్గొ ని ఆయన మాట్లాడారు...జిల్లా ఇన్చార్జ్ మంత్రి సీతక్క అధ్యక్ష తన సమావేశం కాగా, ఈ సమావేశంలో ఉమ్మడి జిల్లా ఎమ్మెల్యేలు, జిల్లాల కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లు, జిల్లా స్థాయి అధికారులు పాల్గొనడంతో సమీక్షా సమావేయాల న్నారు. లబ్ధిదారుల ఎంపికలో రాజకీయాలు అండతో అం శంలో పలు అంశాలపై చర్చ జరిగింది. భైంసాలో అప్పటి ప్రభుత్వ హాయంలో డబుల్ బెడ్ రూమ్ లు నిర్మించారని, తాగునీటి సౌకర్యం, డ్రైనేజీ, రహదారి వ్యవస్థ కోసం నిధు లు మంజూరు చేసి పనులు ప్రారంభించాలన్నారు. లబ్ధిదా రులను గుర్తించినప్పటికీ ఇప్పటివరకు అధికారులు సర్టిఫి కెట్లు అందించకపోవడం ఏంటని ప్రశ్నించారు. లబ్ధిదా రుల ధ్రువపత్రాలు అందించడానికి జాప్యం ఎందుకు అవుతుందని అన్నారు. భైంసాతో పాటు, పలు గ్రామాల్లో డబుల్ బెడ్ రూమ్‌ల పరిస్థితి ఇదే విధంగా ఉందన్నారు. ప్రభు త్వం నిధులు మంజూరు చేసినప్పటికీ ఇంకా పనులు ప్రా రంభం కావడం లేదన్నారు. అదేవిధంగా 10 సంవత్సరాల కాలంగా గ్రామాల్లో పేదలకు ఇండ్లు లేక పరితపించారని, ప్రస్తుతం లబ్దిదారుల ఎంపిక జరుగు తున్న తరుణంలో అసలైన పేదవారిని గుర్తించి, వారికి ఇండ్ల మంజూరు చే కూడదన్నారు. అదేవిధంగా ఎంతో కాలంగా ఎదురుచూ స్తున్న రేషన్ కార్డుల ఎంపిక ప్రక్రియ ప్రభుత్వం ప్రారంభిస్తామనడం మంచి పరిణామమన్నారు. పలువురు ఉపాధి కోసం ఇతర దేశాలకు వలస వెళ్లారని ముథోల్ నియోజక వర్గంలో పలు గ్రామాల్లో యువకులు, పలువురు ఉపాధి కోసం ఇతర దేశాలకు వలస వెళ్లారని వాళ్ళు లేకున్నా, రేషన్ కార్డులో వారి పేరు నమోదు చేసే లా చర్యలు చేపట్టాలన్నారు. 10 సంవత్సరాల కాలంగా రేషన్ కార్డులు ఇవ్వలేదని, ఎన్నో కుటుంబాలు కార్డుల కోసం ఎదురుచూస్తున్నాయని, సర్వే పకడ్బందీగా నిర్వ హించి అర్హులందరికీ రేషన్ కార్డులు ఇవ్వాలన్నారు. అనం తరం పలు కార్యక్రమాలపై సమీక్ష జరగగా, ఎమ్మెల్యే పవ ర్ రామారావు పటేల్ మంత్రి సమక్షంలో అధికారులకు పలు సూచనలు ఇచ్చారు.



## రెమ్యూనరేషన్ చెల్లించాలి

**ఆసిఫాబాద్, జనవరి 17 (ప్రభాత సమాచారం)**
ఉపాధ్యాయులకు సమగ్ర కుటుంబ సర్వే రెమ్యూనరేషన్ వెంటనే చెల్లించాలని యూటీఎఫ్ జిల్లా అధ్యక్షురాలు శాంతికుమారి అన్నారు. జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్లో శుక్రవారం ఏవో మధు కరు వినతిపత్రం అందించారు. ఆమె మాట్లాడుతూ జిల్లాలో వం దలాది మంది ఉపాధ్యాయులు కుటుంబ సర్వేలో పాల్గొని, నవం బర్‌లో అధికారులకు సర్వే రిపోర్టు అందించారని తెలిపారు. అధికారులు స్పందించి రెమ్యూనరేషన్ చెల్లించాలని కోరారు. జిల్లా ఉపాధ్యక్షుడు ఇందురావు, కోశాధికారి రమేశ్, నాయకులు హేమంత్, సుభాష్, నవీన్ తదితరలు పాల్గొన్నారు.

## గర్భిణులకు హెచ్ఐవీ పరీక్షలు

**ఆసిఫాబాద్, జనవరి 17 (ప్రభాత సమాచారం)**
జనవరి 1 నుంచి మార్చి 31 వరకు మూడు నెలల పాటు గర్భి ణుల రక్తనమూనాలు సేకరించి.. హెచ్ఐవీ, హెపటైటిస్ బీ, సీ నిర్ధారణ పరీక్షలు చేయనున్నట్లు డీఎంహెచ్ సీతారాం తెలి పా రు. ఇందుకోసం జిల్లాకు రెండు హెచ్ఐవీ సెంటినెల్ సర్వైలెన్స్ ప్లస్ కేంద్రాలు మంజూరైనట్లు వెల్లడించారు. తెలంగాణ స్టేట్ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ సహకారంలో 2025 సంవత్సరానికి జిల్లా కేంద్రం, కాగజ్‌నగర్ పీహెచ్‌సీల్లో ఈ కేంద్రాలు మంజూర య్యాయన్నారు. ఆసిఫాబాద్ పరిధిలో వంద శాంపిళ్ల లక్ష్యానికి ఇప్పటివరకు 11 శాంపిళ్లు సేకరించినట్లు తెలిపారు. కాగజ్‌న గర్ సేకరించినట్లు పేర్కొన్నారు. ఆసిఫాబాద్ నోడల్ అధికారిగా డాక్టర్ అజ్మత్, డాక్టర్ శ్రీధర్‌ను నియమించినట్లు వెల్లడించారు.

## చెరువులో మునిగి యువకుడి మృతి

**బోథ్ (ఆదిలాబాద్), జనవరి 17 (ప్రభాత సమాచారం)**
మండలంలోని కంటెగాం గ్రామ శివారులోని స్నానానికి వెళ్లి చెరువులో మునిగి యువకుడు మృతిచెందాడు. ఎస్సై ప్రవీణ్ కు మార్ తెలిపిన వివరాల ప్రకారం.. మహారాష్ట్రలోని చంద్రాపూర్ జిల్లా డోంగ్రాగావ్ గ్రామానికి చెందిన బద్దవాల్ భారు తన భార్య నరు, ఇద్దరు కుమారులతో కంటెగాం గ్రామ శివారులోని చెరువు వద్ద మూడు రోజులుగా 300 ఆవులు, 400 గొర్రెలు, 100 మేకలను మేపుతున్నాడు. కాగా, భారు చిన్న కుమారుడు రామేశ్వర్ (19) శుక్రవారం ఉదయం 8 గంటల ప్రాంతంలో సాబ్లె అమర్ సింగ్, పండరి అంకుష్తో కలిసి చెరువులో స్నానం చేయడానికి వెళ్లాడు. ఈ క్రమంలో రామేశ్వర్ చెరువులో లోతైన ప్రాంతానికి వెళ్లి ఈత రాక మునిగిపోయాడు. గమనించిన అమ ర్ సింగ్, అంకుష్ కాపాడే ప్రయత్నం చేసినా ఫలితం లేకపో యింది. సమాచారం తెలుసుకున్న ఎస్సై ఘటనా స్థలానికి చేరు కుని గజ ఈతగాళ్లతో చెరువులో గాలింపు చర్యలు చేపట్టి రామే శ్వర్ మృతదేహాన్ని వెలికితీశారు. మృతుడి తండ్రి భారు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## ఎన్ఎంఎం సదస్సు ఉపాధ్యాయుడి ఎంపిక

**ఆదిలాబాద్, జనవరి 17 (ప్రభాత సమాచారం)**
నూతన విద్యావిధానం- 2020 అమలులో భాగంగా జ తీయ ఉపాధ్యాయ విద్యా మండలి (ఎన్సీటీఈ) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నేషనల్ మిషన్ ఆన్ మెంటరింగ్ సభ్యునిగా జిల్లాకు చెందిన ఉపాధ్యాయుడు ఎంపికయ్యారు. గుడిహత్నూర్ మం డలం తోషం జెడ్పీ ఉన్నత పాఠశాలలో పనిచేసే సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుడు, జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత భేదో డ్కర్ సంతోష్ కుమార్ను కేంద్ర విద్యాశాఖ ఎంపిక చేసింది. ఈ మేరకు ఎన్సీటీ ఈ-ఎన్ఎంఎం కన్వీనర్ దినేశ్ చతుర్వేది నుంచి ఇటీవల ఆయన మెయిల్ అందుకున్నారు. ఈ మిషన్లో భాగంగా సాంఘిక శాస్త్ర బోధన పద్ధతులు, బోధనలో డిజిటల్ సాంకేతిక పరిజ్ఞానం వినియోగం తదితర అంశాలపై వివిధ రాష్ట్రాల్లోని ఉపాధ్యాయులకు శిక్షణ ఇవ్వనున్నారు. ఈ సంద ర్భంగా భేదోడ్కర్ సంతోష్ కుమార్ను పాఠశాల ప్రధానోపాధ్యా యుడు గోపాల్సింగ్ తిలావత్, ఉపాధ్యాయులు అభినందించారు.

## దహెగాంలో రక్తదాన శిబిరం

**ముథోల్, జనవరి 17 (ప్రభాత సమాచారం)**
మండలంలోని దహెగాం గ్రామంలో శ్రీస్వామి నరేంద్రాచార్య మహరాజ్ సంస్థాన్ తెలంగాణ పీఠం ఆధ్వర్యంలో శుక్ర వారం రక్తదాన శిబిరం నిర్వహించారు. తెలంగాణ పీఠం సభ్యులు కాంశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ జగద్గురు నరేం ద్రాచార్య మహరాజ్ ఆదేశాల మురకు జనవరి 4 నుంచి 19వ తేదీ వరకు దేశమంతా రక్తదాన శిబిరాలు నిర్వహి స్తున్నట్లు తెలిపారు. స్వామిజీ సంకల్పంలో భాగంగా లక్ష యూనిట్ల రక్తం ప్రభుత్వానికి అందించాలని లక్ష్యంగా పెట్టు కున్నట్టు తెలిపారు. అనంతరం రక్తదానం చేసిన యువకులకు పండ్లను పంపిణీ చేశారు.

## చిరుత దాడిలో లేగదూడ మృతి



**సారంగాపూర్, జనవరి 17 (ప్రభాత సమాచారం)**
మండలంలోని దుప్యాతండా అటవీ ప్రాంతంలో శుక్రవా రం మేతకు వెళ్లిన లేగదూడపై చిరుత దాడి చేసి హత మార్చింది. డీఆర్వో నజీర్ ఖాన్ తెలిపిన వివరాల ప్రకా రం.. దుప్యాతండాకు చెందిన జాదవ్ ప్రేమకుమార్ అనే రైతు తన ఆవులు, లేగదూడలను సమీప అట వీ ప్రాంతంలో మేతకు తరలించాడు. ఈక్ర మంలో చిరుతపులి ఆవుల మందపై దాడిచేసి లేగదూడను హతమార్చింది. గమనించిన పశు వుల కాపరులు కేకలు వేయడంతో అక్కడ నుంచి చిరుతపులి పారిపోయింది. అటవీశాఖ సిబ్బందికి సమాచారం ఇవ్వడంతో డీఆర్వో నజీర్ ఖాన్, ఎఫ్బీవోలు వెన్నెల, సుజాత ఘటనాస్థలానికి చేరుకున్నారు. లేగదూడ కళేబరాన్ని పరిశీలించి చిరుత పాదముద్రలు గుర్తించారు. అనంతరం సమీప పంటపొలాల్లో ఉన్న రైతులు, అటవీ ప్రాంతంలోని గ్రామాల ప్రజలను చిరుత సంచారంపై అప్రమత్తం చేశారు. చిరుతకు ఎలాంటి హాని తలపెట్టవద్దని, కంటపడితే సమాచారం ఇవ్వాలని సూచించారు. మృతి చెందిన లేగదూడ యజమానికి పరిహారం అందేలా చూస్తామని తెలిపారు.

## పాత కక్షలతో హత్యాయత్నం

**భీమిని, జనవరి 17 (ప్రభాత సమాచారం)**
కన్నెపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని విగాం గ్రామపంచా యతీకి చెందిన జిల్లపల్లి విగ్నేష్ అదే గ్రామానికి చెందిన ఐదుగురు పాత కక్షలతో హత్యాయత్నానికి పాల్పడ్డారు. బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం.. శుక్రవారం ఉద యం వాకింగ్‌కు వెళ్తున్న విగ్నేష్ అదే గ్రామానికి చెందిన జిల్లపల్లి నాని, లక్ష్మీనారాయణ, శ్రీనివాస్, వివేక్వర్ధన్, హర్షవర్ధన్ కర్రలతో దాడి చేశారు. అతడిని విచక్షణా రహితంగా కొట్టి తీవ్రంగా గాయపర్చారు. దీంతో విగ్నేష్ భార్య అనిత పోలీసు ఫిర్యాదు చేశారు.ఈ బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై గంగారాం తెలిపారు.

## మహిళను వేధించిన ఒకరిపై కేసు నమోదు

**ఇంద్రవెల్లి, జనవరి 17 (ప్రభాత సమాచారం)**
ఆదిలాబాద్ రూరల్ చిచరిఖానాపూర్ గ్రామానికి చెందిన ఓ మహిళను వేధించిన అదే గ్రామానికి చెందిన వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై సునీల్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. చిచధరిఖానాపూర్ గ్రామా నికి చెందిన ఓ మహిళ ఇంద్రవెల్లి మార్కెట్‌కు వచ్చి గురువారం సాయంత్రం తిరిగి ఆటోలో ఇంటికి వెళు తుండగా ఇదే ఈ సమయంలో అదే గ్రామానికి చెందిన వాగ్మారే తాతగత్ తన పక్కనే కూర్చొని చీర లాగడంతో పాటు తన శరీరాన్ని తాకి వేధించినట్లు, తనతో అసభ్యక రంగా ప్రవర్తించినట్లు బాధితురాలు పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ మేరకు కేసు నమోదు చేసినట్లు ఇంద్రవెల్లి ఎస్సై తెలిపారు.

## లైంగికదాడికి పాల్పడ్డ కేసులో రెండేళ్ల జైలు శిక్ష

**ఆదిలాబాద్, జనవరి 17 (ప్రభాత సమాచారం)**
పెళ్లి చేసుకుంటానని నమ్మించి మహిళను గర్భవతిని చేసిన ఓ వ్యక్తికి రెండేళ్ల జైలుశిక్ష, రూ. 10వేల జరిమా నా విధిస్తు జిల్లా మొదటి అదనపు జడ్జి డాక్టర్ శివ రాం ప్రసాద్ తీర్పు చెప్పినట్లు లైజన్ అధికారి ఎం. గంగాసింగ్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకా రం.. ఆదిలాబాద్ పట్టణంలోని భగత్ సింగనగర్ కాలనీకి చెందిన మెరుగు పద్మ ఆర్టీసీ బస్టాండ్లో స్వీప ర్గా పనిచేస్తోంది. అదే బస్టాండ్లో పారిశుధ్య కార్మికు డిగా పనిచేసే మోచిగల్లికి చెందిన కొడే మనోజ్తో కొంతకాలంగా పరిచయముంది. మాయమాటలు చెప్పి ఆమెను లోబర్చుకున్నాడు. పెళ్లి చేసుకుంటానని నమ్మించాడు. ఈ క్రమంలో ఆమె గర్భం దాల్చింది. గర్భాన్ని తొలగించుకోవాలని ఆమెపై దాడికి పాల్ప డ్డాడు. అంతే కాకుండా ఎస్సీ కార్పొరేషన్ ద్వారా పొం దిన కారు తీసుకున్నాడు. దీంతో ఆమె 2020 జూన్ 29న పోలీస్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. అప్పటి టూ టౌన్ సీఐ శ్రీనివాస్ కేసు నమోదు చేశారు. పీపీ షహీ న్ సుల్తానా కోర్టులో సాక్షులను ప్రవేశపెట్టి నేరం రుజువుచేయగా జడ్జి పైతీర్పు ఇచ్చారు.

## లబ్ధిదారులకు రేషన్ కార్డులు మంజూరు చేయండి

**ముథోల్, జనవరి 17 (ప్రభాత సమాచారం)**
ముథోల్ మండలం తరోడా గ్రామంలో అర్హులైన ప్రతి కుటుంబానికి రేషన్ కార్డు మంజూరు చేయాలని కోరుతూ శుక్రవారం జిల్లా కలెక్టర్ అభిలాష అభిన వ్‌ను తాజా మాజీ సర్పంచ్ శ్వేతా రవి కిరణ్ గౌడ్ వినతి పత్రాన్ని అందించారు. గ్రామంలో 130 కు టుంబాలు రేషన్ కార్డుల కొరకు అర్హత కలిగి ఉండ గా, కేవలం 70 రేషన్ కార్డులు మంజూరు అయ్యా యని తెలిపారు. అర్హత కలిగిన మిగతా కుటు ంబాలు ఆందోళనకు గురవుతున్నారని విన్నవించారు.



ప్రభాత సమాచారం Digital Edition
తెలంగాణ తెలుగు దినపత్రిక





# గోదావరి జలాలతో తిరుగుపయనమైన మెస్రం వంశీయులు

- కలమడుగుకు చేరుకున్న వంశీయులు
- 28 నుంచి నాగోబా మహా జాతర ప్రారంభం
- పవిత్రమైన ఝురిలో గంగాలం సేకరణ
- కేస్లాపూర్‌కు 192 మంది మెశ్రం వంశీయులు
- హస్తల మడుగులో గంగాదేవికి ప్రత్యే పూజలు
- మెశ్రం వంశీయులకు స్థానం పలిన గ్రామస్తులు





**జన్నారం, జనవరి 17 (ప్రభాత సమాచారం)**
నాగోబా జాతర పురస్కరించుకుని నాగదేవతను గోదావరి జలాలతో అభిషేకించడం ఆనవాయితీ. ఏటా మెస్రం వంశీయులు మంచిర్యాల జిల్లా జన్నారం మండలం కలమడుగు గోదావరి నది హస్తల మడుగు నుంచి జలాలు తీసుకెళ్తారు. ఇందుకోసం కేస్లాపూర్ నుంచి ఈ నెల 10న పాదయాత్రగా బయల్దేరిన మెస్రం వంశీయులు గురువారం రాత్రి జన్నారం మండలం నర్సింగపూర్ గ్రా మానికి చేరుకుని బసచేశారు. శుక్రవారం ఉదయం 7 గంటలకు కలమడుగు గోదావరి నదికి చేరుకున్నారు. హస్తలమడుగులో జలాలను తీసుకెళ్లే కలశం(ఝరి)లను శుభ్రం చేశారు. నదిలో స్నానాలు అనంతరం దంపుడు బియ్యం, ఇంటింటి నుంచి తీసుకొచ్చిన పప్పుతో భోజనం చేశారు. కలశంలో గోదావరి నీటిని నింపారు. దానిని కర్రకు కట్టి పూజలు చేశారు. అనంతరం వరుస క్రమంలో తిరుగు పయనమయ్యారు. ఈ నెల 20న కేస్లాపూరుర్ చేరుకుంటామని కటోడ హన్మంతరావు, వంశీయులు మారుతి, తిరుపతి తెలిపారు. స్థానిక నాయకుడు మెస్రం రాజకుమార్ వారి వెంట ఉండి ఏర్పాట్లు చేశారు.

## జాతీయస్థాయి పోటీలకు ఎంపిక

**రెబ్బెన, జనవరి 17 (ప్రభాత సమాచారం)**



మహారాష్ట్రలోని నాగ్‌పూర్‌లో ఈ నెల 17 నుంచి జరిగే 69వ జూనియర్ నేషనల్ బాలా బ్యాడ్మింటన్ పోటీలకు జిల్లా క్రీడాకారులు ఎంపికైనట్లు బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి నారాయణరెడ్డి తెలిపారు. రెబ్బెన మండలం గోలేటికి చెందిన షార్ప్ స్టార్ బాల్బ్యాడ్మింటన్కు చెందిన క్రీడాకారులు బాలుర విభాగంలో పిరిసింగుల సాయి చరణ్, దామెర ప్రేమకుమార్, బాలికల విభాగంలో తుపాకుల ప్రజ్వల శ్రీ ఎంపికైనట్లు పేర్కొన్నారు. జాతీయ స్థాయికి ఎంపికైన క్రీడాకారులను బాల్బ్యాడ్మింటన్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు నర్సింగం, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి ఎస్.తిరుపతి, షార్ప్ స్టార్ బాలా బ్యాడ్మింటన్ అధ్యక్షుడు మహేందర్, ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు అభినందించారు.

## మదీన మస్జీద్ అధ్యక్షుడిగా మొహమ్మద్ అబ్దుల్ ఇమ్రాన్

**ఉట్నూర్, జనవరి 17 (ప్రభాత సమాచారం)**



ఉట్నూర్ పట్టణంలోని మోమిన్‌పుర మదీన మస్జీద్ కార్యవర్గాన్ని శుక్రవారం ఎన్నుకొన్నారు. అధ్యక్షుడిగా (సదర్)గా మొహమ్మద్ అబ్దుల్ ఇమ్రాన్, నాయబ్ సదర్‌గా మొహమ్మద్ అతీక్, కార్యదర్శిగా అంజాద్ ఖాన్ ఎన్నికయ్యారు. సభ్యులుగా మజర్ ఖాన్,మొహమ్మద్ సలీం, జహేద్ హుస్సన్, ఫరూక్, అమీర్, మొహమ్మద్ అమీర్,రఫీక్ ఖాన్, షేక్ అలీం ఇమ్రాన్ ఖాన్ ఎన్నికయ్యారు.

## నాగోబా జాతర తైబజార్ వేలం



**ఇంద్రవెల్లి, జనవరి 17 (ప్రభాత సమాచారం)**
ఈ నెల 28వ తేదీన మెస్రం వంశీయుల మహాపూజతో ప్రారంభించనున్న నాగోబా జాతర సందర్భంగా శుక్రవారం దర్బార్ హాల్లో దేవాదాయ, రెవెన్యూ శాఖల అధికారులు, మెస్రం వంశీయులు వేలం నిర్వహించారు. తైబజార్ నిర్వహణను రూ.7.26 లక్షలకు కేంద్రే అవదూత్ దక్కించుకున్నారు. జాతరలోని దుకాణా సముదాయాలతో పాటు ఆలయానికి విద్యుత్ సరఫరా బాధ్యతలను రూ.2.01 లక్షలకు మరొకరు సొంతం చేసుకున్నారు. ప్యాలాలు, పుట్నాల అమ్మకపు బాధ్యతల ద్వారా రూ.50 వేలు, కొబ్బరి ముక్కల సేకరణ కాంట్రాక్ట్ ద్వారా రూ.2లక్షల ఆదాయం సమకూరింది. ఈసారి వేలం ద్వారా రూ.9.97లక్షల ఆదాయం వచ్చింది. ఇంకా వాహనాల పార్కింగ్, కొబ్బరి కాయల దుకాణాల ఏర్పాటుకు వేలం నిర్వహించాల్సి ఉందని దేవాదాయశాఖ ఈవో రాజమౌళి ఈ సందర్భంగా తెలిపారు. కార్యక్రమంలో తహసీల్దార్ ప్రవీణ్ కుమార్, ఆలయ పీఠాధిపతి మెస్రం వెంకట్రావ్, గ్రామస్తులు మెస్రం నాగ్నాథ్, తోడసం సాగర్, మెస్రం ఆనందావ్, షేక్నాథ్, దేవాదాయశాఖ అధికారి రవి తదితరులు పాల్గొన్నారు.

## కోలాం గిరిజనులకు దుప్పట్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే





**ఉట్నూర్, జనవరి 17 (ప్రభాత సమాచారం)**
మండలంలోని జెండాగూడా, మొర్రిపేట్, శివగూడా గ్రామాలలోని కోలాం, నాయక్ పోడు గిరిజనులకు ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ శుక్రవారం దుప్పట్లను పంపిణీ చేశారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ. ఈ ప్రాంతంలోని నిరుపేదలకు సేవ చేయడమే తమ లక్ష్యమని అన్నారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని మారుమూల గ్రామాలలో పెరుగుతున్న చలిని దృష్టిలో ఉంచుకొని నిరుపేద కోలాం,నాయకపోడు గిరిజనులకు తమవంతుగా దుప్పట్లను పంపిణీ చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జైనూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బానోత్ జైవంతరావు,ఆర్టీఏ జిల్లా సభ్యులు దూట రాజేశ్వర్, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు లింగంపల్లి చంద్రయ్య, ఉట్నూర్ మండల అధ్యక్షుడు అబ్దుల్ ఖయ్యుం, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఇక్బాల్,మాజీ సర్పంచ్లు భీమన్న,జగదీష్, కాంగ్రెస్ నాయకులు దాసండ్ల ప్రభాకర్,రాజేష్, మహేందర్, గ్రామ పటేల్లు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



### అర్హులైన ప్రతీ ఒక్కరికి సంక్షేమ పథకాలు

# అందేలా చర్యలు చేపట్టాలి

- ట్రైబల్ - నాన్ ట్రైబల్ రైతులకు బ్యాంకు రుణాలు ఇచ్చి న్యాయం చేయాలి
- కొత్త రేషన్ కార్డులు అందరికి ఇచ్చేలా పకడ్బందీగా చర్యలు తీసుకోవాలి
- టైగర్ జోన్ పరిధిలోని ఆదివాసి రైతులకు పట్టాలు అందేలా చర్యలు తీసుకోవాలి
- ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాస్థాయి కార్యచరణ ప్రణాళిక సమావేశంలో ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్

**నిర్మల్, జనవరి 17 (ప్రభాత సమాచారం)**
రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు క్షేత్రస్థాయిలో ప్రతి పేదవాడికి అందేలా చర్యలు తీసుకోవాలని ఖానాపూర్ నియోజకవర్గ శాసన సభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. శుక్రవారం నిర్మల్ జిల్లా కలెక్టర్ సమావేశ మందిరంలో ఉమ్మడి అదిలాబాద్ జిల్లా స్థాయి కార్యచరణ ప్రణాళిక సమావేశంలో జిల్లా ఇంచార్జి మంత్రి సీతక్కతో కలసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ. ఏజెన్సీ ప్రాంతంలో గిరిజన, గిరిజనేతర రైతులకు పట్టాలు లేవని,2014 కు పూర్వం పిపి ల్యాండ్లకు పహానిలు ఇచ్చి రైతులకు అన్ని రకాల సదుపాయాలు కల్పించడం జరిగిందన్నారు. గత ప్రభుత్వం పీపీ ల్యాండ్లకు పహానిలు ఇవ్వకుండా రైతులకు తీవ్రంగా నష్టపరిచిందని అన్నారు. ప్రజా ప్రభుత్వం పిపి ల్యాండ్ రైతులకు బ్యాంకు రుణాలు ఇచ్చేలా చర్యలు చేపట్టాలన్నారు. టైగర్ జోన్ పరిధిలోని గిరిజన రైతులు సాగు చేసుకుంటున్న భూములకు సర్వే జరిగినప్పటికీ ఇప్పటివరకు పట్టాలు అందలేదని, ప్రభుత్వం దీన్ని దృష్టిలో ఉంచుకొని పట్టాలు ఇవ్వాలన్నారు. రేషన్ కార్డు లేని ప్రతి ఒక్కరిని గుర్తించి వారికి కొత్త రేషన్ కార్డులు ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సి,ఉమ్మడి జిల్లా ఎమ్మెల్యేలు, జిల్లా కలెక్టర్లు, ఐటిడిఎ పిఓ, అదనపు కలెక్టర్లు, గ్రంథాలయ చైర్మన్లు, మార్కెట్ కమిటీ చైర్మన్ లు, ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుంచి బర్డ్‌వాక్ ఫెస్టివల్-3

**బెజ్జూర్, జనవరి 17 (ప్రభాత సమాచారం)**
జిల్లా అడవులు అటవీసంపద, జీవవైవిధ్యంతోపాటు వివిధ రకాలపక్షులు, వణ్యప్రాణులకు పెట్టిందిపేరు. జిల్లాలో అటవీశాఖ అధికారులు వివిధరకాల పక్షిజాతులను గుర్తించేందుకు బర్డ్‌వాక్‌ఫెస్టివల్-3ని ఈనెల18,19 తేదీల్లో నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు. బాహ్య ప్రపంచానికి తెలియని ఎన్నోరకాల పక్షిజాతులను కనుగొనేందుకు జిల్లాకు 20 మంది ఔత్సాహికులు, శాస్త్రవేత్తలు, ఫొటో,వీడియోగ్రాఫర్లు రానున్నట్లు అటవీఅధికారులు పేర్కొంటున్నారు. వీరంతా జిల్లాలోని పెంచికలపేట, సిర్పూర్(టి), కాగజ్‌నగర్ మండలాల్లోని అటవీప్రాంతాలను సందర్శిస్తారు. అటవీ ప్రాంతంలో ఉన్నపక్షిజాతులపై అధ్యయనం చేస్తారు.

**అరుదైన పక్షులకు ఆలవాలం..**
ఈసారి నిర్వహించే బర్డ్‌వాక్‌లో మరిన్ని పక్షిజా తులు కనుగొనేందుకు అటవీశాఖ ఏర్పాట్లు చేస్తోంది. ఈప్రాంతంలో అరుదైన పక్షిజాతుల్లో పెర్యూరైన్ పాల్కన్, బ్రౌన్ శ్రెరో, బ్రౌన్ రాక్‌చాట్, బ్ల్యూత్రాట్, బ్లాక్ బెల్లిడ్‌టర్న్, రుడ్డీ షెల్డ్‌డర్, సౌతర్న్ గ్రేశ్రెర్, అలెగ్జాండర్ ప్యారా కెట్ట్ వంటి పక్షిజాతులు ఇక్కడ ఉన్నాయనిగుర్తించారు. అంతేకాకుండా శీతాకాలంలో విదేశాల నుంచి వచ్చే వలసపక్షులు కూడా ఇక్కడ ఆవాసంగా ఉన్నాయి. ఇవిఎక్కువగా అన్ని ప్రాంతా ల్లో కనిపించవని అధికారులు పేర్కొంటున్నారు. ఇతర రాష్ట్రాల్లో అరుదుగా ఉండే పక్షిజాతులకు ఈ ప్రాంతం నిలయంగా ఉందని చెప్పవచ్చు. పక్షులను చూడాలనుకునే వారికి ఇది మంచి అవకాశంగా ఉంటుందని అధికారులు బావిస్తున్నారు.